PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 14.06.2013, శుక్రవారం

సంపుటి : 33 సంచిక : 02

పేజీలు : 12, వెల : ₹ 4




Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
ISO 9001-2008
CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి  సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com


## కేంద్రంలో... నరేంద్ర మోడి




వ్యక్తులు శక్తివంతులైతే వ్యవస్థలను సైతం మార్చగలరు. సమాజాన్ని కూడా ప్రభావితం చేయగలరు. తమ వెంట ప్రజలను నడిపించగలరు. తమ ఉన్నతమైన ఆలోచనా విధానాలతో ప్రజావ్యవస్థను పరుగెత్తించగలరు.

ప్రస్తుతం దేశ, రాష్ట్ర రాజకీయాలలో అటువంటి నాయకులు ఇద్దరు కనిపిస్తున్నారు. తన పరిపాలనా పటిమతో జాతీయంగా పాపులర్ అయిన నరేంద్ర మోడీ ఒకరైతే, కాంగ్రెస్ అధిష్టానాన్నే తలదన్ని ఢిల్లీ అహంకారాన్ని ప్రశ్నించి సోనియాగాంధీ తల తిరిగేలా చేసి, వారు పెట్టిన సిబిఐ కేసులను ఎదుర్కొంటున్న మొండి యువనాయకుడు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి రెండో వ్యక్తి. ఇప్పుడు వీరిలో నరేంద్ర మోడీ జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటే, జగన్ మన రాష్ట్ర రాజకీయాలనే మలుపు తిప్పుతున్నాడు. (మిగతా 5వ పేజీలో)

## రాష్ట్రంలో... జగన్ వేడి




## • చిరు గురి
## ఉచ్చులో దాసరి


(వివరాలు 5వ పేజీలో)



- బొబ్బిలిపులి పై బొగ్గు మసి
- బ్యాక్‌గ్రౌండ్‌లో చిరంజీవి డైరెక్షన్
- సిబిఐ బోనులో దర్శకరత్న
- జిందాల్‌తో జింతాక్క చితచిత

## టియస్ఆర్ ముందు
# ఏపాటి... దగ్గుపాటి!

తిక్కవరపు సుబ్బరామిరెడ్డి... ఆయన ఏ రంగంలోనైనా అగ్రగణ్యుడే! ఆ విషయాన్ని పక్కన పెడితే అజాతశత్రువుగా పేరు బడ్డాడు. ఆయన కాంగ్రెస్‌పార్టీలోనే వుంటున్నా ప్రతిపక్ష పార్టీల వాళ్లు సైతం అయనను ఎన్నడూ వేలెత్తి చూపలేదు. రాజకీయ ప్రత్యర్థులు సైతం ప్రశంసించే వ్యక్తిత్వం ఆయనది. వ్యక్తిగతంగా గాని, రాజకీయంగా గాని ఎప్పుడూ ఎవరినీ పన్నెత్తుమాట అని ఎరుగడు. చీమకు కూడా హాని చేయని శివభక్తుడు.




కాని ఇప్పుడాయనను దగ్గుపాటి దంపతులు అనవసరంగా రాజకీయ వివాదాల్లోకి లాగారు. విశాఖపట్నం లోక్‌సభ సీటు కేంద్రంగా టీఎస్ఆర్, దగ్గుపాటిల మధ్య వార్ నడుస్తుండడం తెలిసిందే! టీయస్ఆర్ దయతలిస్తే దగ్గుపాటి పురంధేశ్వరి 2009లో విశాఖ నుండి పోటీ చేయగలిగింది. ఈసారి ఎన్నికలలో విశాఖ నుండి (మిగతా 5వ పేజీలో)



## • పోర్టుకు...
## సపోర్టు

(వివరాలు 12వ పేజీలో)



- కృష్ణపట్నం పోర్టును సందర్శించిన కేంద్ర సాధికారక కమిటీ
- వెల్లువెత్తిన నిరసనలు
- పరిశీలించి వెళ్లిన నిపుణులు

శ్రీమతి జె.బాలార్క
అభినందన సభ



జూన్ 16, 2013, ఆదివారం
సాయంత్రం గం.6.05 నిముషాలకు
టౌన్‌హాలు, నెల్లూరు.

ఆహ్వానము

అమెరికాలో జరిగిన తానా (TANA)
(తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్‌అమెరికా)
19వ ద్వైవార్షిక సమావేశాలలో పాల్గొని వచ్చిన సందర్భంగా
సుప్రసిద్ధ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు
శ్రీమతి జె.బాలార్క గారికి
విక్రమ సింహపురి సంగీత సభ
సింహపురి సుస్వరాలు
కళాంజలి
సంయుక్త సారథ్యంలో
అభినందన సభ.

:: ఆత్మీయ అతిథులు ::
శ్రీ సిహెచ్. పెంచలరెడ్డి
అదనపు జాయింట్ కలెక్టర్, నెల్లూరుజిల్లా.
శ్రీమతి కె.మాధవీలత
రెవెన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు.
శ్రీ తుంగా శివప్రభాత్‌రెడ్డి
సంగ్రాహకులు, 'లాయర్' వారపత్రిక

ఈ సందర్భంగా శ్రీమతి బాలార్క శిష్యబృందంచే
అన్నమాచార్య సంకీర్తన జరుగును.

అందరూ ఆహ్వానితులే...

బి.వి.నరసింహం
కార్యదర్శి, విక్రమ సింహపురి సంగీతసభ

వాకాటి విజయకుమార్‌రెడ్డి
అధ్యక్షులు, సింహపురి సుస్వరాలు

వీరిశెట్టి హజరత్‌బాబు
గౌరవాధ్యక్షులు, కళాంజలి

సహకారం
'కళాంజలి' అనంత్



రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తదుపరి ఎన్నికలలో కూడా ఆత్మకూరు నియోజకవర్గం నుండే పోటీ చేస్తారా? రాజకీయవర్గాలలో తీవ్రచర్చ జరుగుతున్న అంశమిది. ఈసారి ఆయన నెల్లూరు నగరానికి వస్తాడని కొందరంటుంటే, తాజాగా ఆయన వెంకటగిరి మీద దృష్టి పెడుతున్నాడని మరికొందరంటున్నారు.

# ఆత్మకూరా? వెంకటగిరా?

ఆనం రామనారాయణరెడ్డి ఇంకో నియోజకవర్గంలోకి వెళ్లే పనయితే ఆత్మకూరు అభివృద్ధికి వందలకోట్ల నిధులు మంజూరు చేస్తారా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. రామనారాయణరెడ్డి చేసినంతగా ఆత్మకూరును ఇంతవరకు ఏ ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేకపోయారు. ఆనం ఆర్థికమంత్రి అయ్యాక ఆత్మకూరుకు మహర్దశ పట్టిందనే అనుకోవచ్చు. అయితే ఈ అభివృద్ధిని ప్రజలు స్వాగతిస్తున్నారా? హర్షించి రేపు ఆనంకే ఓట్లే స్తారా? అనే సందేహాలు కూడా లేకపోలేదు. అన్ని నియోజకవర్గాలలోలాగే ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా జగన్ గాలి వుంది. నెల్లూరు లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలలో ఇక్కడ వైకాపాకు 30వేల ఓట్ల మెజార్టీ రావడం జరిగింది. దీనికి తగినట్లు మండలాల వారీగా స్థానిక నాయకత్వం కూడా బలహీనంగా మారుతుంది. కాంగ్రెస్ నుండి చాలామంది నాయకులు వైకాపాకు వలసపోయారు. రేపు ఎన్నికల నాటికి ఈ వలసలు పెరిగే అవకాశాలున్నాయి.

ఈ నేపథ్యంలో వెంకటగిరి అయితే ఆయనకు బెటర్ అనే వూహాగానాలు వెలువడుతున్నాయి. ఇక్కడనుండి దిగితే నేదురుమల్లి వర్గానికి పూర్తిగా చెక్‌పెట్టినట్లవుతుంది. వెంకటగిరిలో సగం పాత రాపూరు నియోజకవర్గమే వుంది. రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలు వెంకటగిరి నియోజకవర్గంలోనే వున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరగకముందు ఇవి రాపూరు నియోజకవర్గంలోనే వుండేవి. 1989 నుండి కూడా రామనారాయణరెడ్డికి రాపూరు నియోజకవర్గంతో ఎనలేని అనుబంధం ఏర్పడింది.

ఈ దృష్ట్యా ఆయన వెంకటగిరికి వస్తే పాత నియోజకవర్గానికి వచ్చినట్లవుతుందని, ఆత్మకూరు నుండి డీసీసీబీ ఛైర్మన్‌గా వున్న మెట్టుకూరు ధనుంజయరెడ్డిని పెట్టే అవకాశముందని భోగట్ట!

తెలుగుదేశంపార్టీ రాష్ట్రంలో బలహీనంగా వుంది. అలాగే మన జిల్లాలో కూడా రక్తహీనత వచ్చిన పేషంట్ లాగా వుంది. ఈ కోణంలోనే నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాలలో అంతకంటే బలహీనంగా తయారైంది.



# వీళ్లతో బలపడేనా?

రాష్ట్రంలో, జిల్లాలో తెలుగుదేశం ఇంత శక్తిహీనంగా తయారు కావడానికి మారిన రాజకీయపరిస్థితులు కారణం. నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాలలో ఆ పార్టీ ఇంత బలహీనంగా వుండడానికి ప్రధాన కారణం మాత్రం ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడే! ఇప్పుడు జగన్ మీద కక్ష సాధించడం కోసం కాంగ్రెస్ అధిష్ఠానం మన రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీనే బలి చేస్తున్నట్లుగా ఒకప్పుడు రమేష్‌రెడ్డికి రాజకీయంగా భవిష్యత్ లేకుండా చేయడం కోసం నెల్లూరు నగరంలో తెలుగుదేశంపార్టీనే తుడిచిపెట్టేసాడు చంద్రబాబునాయుడు. దాని ప్రభావంతో ఈరోజుకు కూడా నెల్లూరులో పార్టీ కోలుకోవడం కష్టంగా మారుతుంది. 1999, 2004 వరుస ఎన్నికలలో పొత్తులో భాగంగా నెల్లూరు సీటును బీజేపీకి వదిలేయడంతో ప్రజలు ఇక్కడ తెలుగుదేశంపార్టీనే మరచిపోయే పరిస్థితి వచ్చింది. 2009ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థిగా నిలబడ్డ రమేష్‌రెడ్డి మూడో స్థానంలోకి పోవడం తెలిసిందే! ఇక 2009లో కొత్తగా ఏర్పడ్డ రూరల్ స్థానంను పొత్తులో భాగంగా సీపీఎంకు వదిలేసారు. ఈ నియోజకవర్గంలో దేశం కేడర్ కొంత బలంగా వున్నా, పోటీచేసే అవకాశం రాక నిష్ఫలంగా వుంది. ఈ రెండు నియోజకవర్గాలలో పార్టీ కోలుకునే పరిస్థితులున్నాయా అనేది పెద్ద ప్రశ్నగా వుంది. ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి పాపులర్ లీడర్‌లు లేరు. గత ఎన్నికలలోనే రమేష్‌రెడ్డి పరిస్థితి తేలిపోయింది. నగరం నుండి కౌన్సిలర్ స్థాయి నాయకుల పేర్లు అసెంబ్లీకి వినపడుతున్నాయి. రూరల్ నియోజకవర్గం నుండి కూడా ఇదే పరిస్థితి. డివిజన్‌ల స్థాయి నాయకులు తప్పితే నియోజకవర్గ స్థాయి నాయకులు కనిపించడం లేదు. వీళ్లు పార్టీని ఎంతవరకు లాక్కురాగలరో చూడాలి!

# నెల్లూరంటే నిర్లక్ష్యమా?

- మాదాసుకు మళ్ళీ అదే పదవి
- అలంకారం తప్పితే ఉపయోగం లేదు

పీసీసీ కార్యవర్గంలో జిల్లాకు తగిన ప్రాధాన్యత దక్కలేదు. గతంలో కనీసం నలుగురుకన్నా ఉపాధ్యక్షుడు, ప్రధానకార్యదర్శులు, కార్యదర్శులు వంటి పదవులిచ్చేవారు. కాని ఇప్పుడు ప్రకటించిన కార్యవర్గంలో జిల్లాకు మొండిచేయి చూపించారు. ఒక్క మాదాసు గంగాధరం తప్పితే ఇంకెవరికీ పదవులు దక్కలేదు. అసలే నామినేటెడ్ పదవులు రాక కార్యకర్తలు తీవ్రఅసంతృప్తితో వున్నారు. ఇప్పుడు పార్టీ పదవుల్లో సైతం మొండిచేయి చూపడంతో కార్యకర్తలు ఆగ్రహం చెందుతున్నారు.

తాజాగా ప్రకటించిన పీసీసీ కార్యవర్గంలో మాదాసు గంగాధర్‌కు మళ్ళీ ఉపాధ్యక్ష పదవే వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఆయన ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నాడు. కాని పార్టీ కోసం పనిచేసిన వాళ్లకు కాకుండా ఇలాంటివాళ్లకు ఎమ్మెల్సీ పదవులిస్తే పార్టీ పరువుపోతుందని పక్కనపెడుతూ వచ్చారు. క్రితంసారి పీసీసీలో ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించారు. ఎవరు ముఖ్యమంత్రిగా వున్నా, ఎవరు పీసీసీ అధ్యక్షులుగా వున్నా వారి భుజాలు రాసుకుని నడుస్తూ టీవీలలో కనిపించడం మాదాసుకు అలవాటు. ఈయనకు పదవి ఇచ్చినందువల్ల కార్యవర్గంలో స్కోర్ పెరగడం తప్పించి కాంగ్రెస్‌కు ఎటువంటి ఉపయోగం లేదు.



మూడు నాలుగేళ్ళక్రితం వచ్చిన పోకిరి తెలుగు సినిమాను చూసే వుంటాం..ఆ సినిమాలో బ్రహ్మానందాన్ని ఆల్ ఇండియా బెగ్గర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీ ధర్మం అడుగుతాడు, దాంతో బ్రహ్మానందం భిక్షం వేయకుండా బాగున్నావు పనిచేసుకోకూడదూ అంటూ తిడతాడు. దీంతో రెచ్చిపోయిన అలీ సెల్‌ఫోన్‌లో ఆల్ ఇండియా బెగ్గర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్‌కు ఫోన్‌చేసి బ్రహ్మానందం అంతుచూడాలంటూ భిక్షగాళ్ళందర్నీ తీసుకురమ్మంటాడు. ఈ నేపథ్యంలో బ్రహ్మానందం దారిలో ఎటుపోతున్నా దాదాపు 50 మందికి పైగా భిక్షగాళ్ళు వెంటబడి బాబ్బాబ్బాబు...బాబ్బాబ్బాబు అంటూ విసిగించి భిక్షగాళ్ళు కాళ్ళ దగ్గరికి తీసుకొచ్చే విధంగా చేస్తారు. ఆ సన్నివేశాన్ని దర్శకుడు పూరీజగన్నాథ్ బాగా రక్తి కట్టించాడు. ప్రస్తుతం సమాజంలో జరిగే వాస్తవాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించాడు దర్శకుడు.

నేడు చాలా మంది వ్యక్తులు కష్టపడి పనిచేయకుండా సుఖంగా కాలం వెళ్ళబుచ్చుకునేందుకు ఎంచుకున్న సులభమైన మార్గమే భిక్షాటన. నేడు సమాజంలో చాలా మంది వ్యక్తులు ఆరోగ్యంగా ఉన్నవాళ్ళు సైతం సోంబేరుతనానికి బానిసలై భిక్షాటనే సరైన మార్గమని వివిధ రకాల వేషాలతో, నటనతో వేలాదిమంది భిక్షగాళ్ళు తయారవుతున్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఆయా పర్వదినాల్లో వందలాది మంది భిక్షగాళ్ళు దర్శనమిస్తుంటారు. ఈ మధ్య ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, రైల్వేగేట్లు రోడ్డు సిగ్నల్ పాయింట్ల

## ముష్టిమాఫియాకు...
# బలవుతున్న పసికూనలు

వద్ద కూడా దర్శనమిస్తున్నారు. లేదన్నా వదలరు...పట్టి పీడిస్తుంటారు. వీళ్ళకు ఒక ప్రాంతమంటూలేదు రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, సినిమాహాళ్ళు, దుకాణాలు, ఇళ్లు ఏదీ వదలడం లేదు. కొంతమంది భిక్షగాళ్ళు కుంటి, గ్రుడ్డి వాళ్లుగా కొత్తకొత్త ఎత్తుగడలతో నటిస్తుంటే మరికొంత మంది మహిళలు సంవత్సరంలోపు పసిబిడ్డల్ని బాడుగకు తీసుకుని, వారిని ఎత్తుకుని సెంటిమెంటు మీద దెబ్బ తీస్తూ వీధుల్లో తిరుగుతూ ఎండనక, వాననక, ఆ బిడ్డల్ని తిప్పుతున్నారు. ఈ విధంగా బిడ్డల్ని బాడుగకు తెచ్చుకుంటే పసిబిడ్డల తల్లిదండ్రులకు రోజుకు వంద, రెండొందలు లెక్కన బాడుగ చెల్లిస్తున్నట్లు సమాచారం. పసిబిడ్డల్తో భిక్షాటన చేసే మహిళలు తలకు గుడ్డ కట్టుకుని బాలింతలా నటిస్తూ భిక్షాటన చేస్తున్నారు. పసిబిడ్డలు ఏడవకుండా వాళ్ళకు మత్తు మందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది ఎంత ఘోరం, ఎంత కిరాతకం, ఎంత పాపం... వీళ్ళు బతికేందుకు చిన్ని ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

నగరంలో కూడా ఒక సంఘం ఉన్నట్లు వినికిడి. ఎవరంటే వాళ్ళు భిక్షమెత్తుకునే దానికిలేదు. ఒక దేవస్థానం వద్ద ఉండే భిక్షగాళ్ళు మరొక దేవస్థానానికిగాని, మసీదువద్దగాని, చర్చిల వద్దగాని భిక్షమెత్తుకునే దానికి లేదు. వీళ్ళకు అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వున్నట్లు సమాచారం. కొత్తగా భిచ్చమెత్తుకోవాలంటే సంఘంలో నామినల్ ఫీజు చెల్లించాలనే కండీషన్ కూడా వున్నట్లు సమాచారం. ఈ వ్యవస్థను రూపుమాపేందుకు ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం వుంది. ముష్టి మాఫియాను... మాఫీ చేయించాల్సిన కఠిన నిర్ణయం తీసుకోవాల్సింది కూడా ప్రజలే.....



## బ్బాబ్బాబ్బాబు...

పసిబిడ్డల్తో భిక్షాటన చేసే మహిళలు తలకు గుడ్డ కట్టుకుని బాలింతలా నటిస్తూ భిక్షాటన చేస్తున్నారు. పసిబిడ్డలు ఏడవకుండా వాళ్ళకు మత్తు మందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది ఎంత ఘోరం, ఎంత కిరాతకం, ఎంత పాపం... వీళ్ళు బతికేందుకు చిన్ని ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.


PDF Compressor Free Version





PDF Compressor Free Version






## సిగ్గుకు సిగ్గులేదు!

ఒకావిడకు మాటిమాటికి సిగ్గువస్తుంటే, ఆమె నేస్తం 'ఈ సిగ్గుకు సిగ్గులేదు' అన్నదట! పుట్టిన బుద్ధి పుడకలతో కాని పోదంటారు. సర్వోన్నత న్యాయస్థానం సీబీఐని పంజరంలో చిలుకతో పోల్చినా, 'నవ్విపోదురుగాక నాకేమి?' అన్నట్లు కేంద్ర సర్కారు సీబీఐ మీద పెత్తనాన్ని వదలుకోవడానికి ఇష్టం లేక స్వల్ప సవరణలతో సరిపెట్టేందుకు సిద్ధమవుతూ ఉండటం దానికి సిగ్గు(కేంద్ర సర్కార్‌కి) లేదని తేటతెల్లమైంది. ఈసారి సర్వోన్నత న్యాయస్థానం సీబీఐని కుక్కతోకతో పోల్చితే అప్పటికైనా కాంగ్రెస్‌కు బుద్ధి వస్తుందేమో!

కురుగూరు రంగనాథం, నెల్లూరు.

## బర్తరఫ్ సమంజసమే

ముఖ్యమంత్రిని, ఆయన విధానాలను పదేపదే విమర్శిస్తున్న డి.ఎల్.రవీంద్రరెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయడం సమంజసమే! మంత్రులంతా ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయాలి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో పొరపాట్లు వుంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలేగాని బహిరంగంగా విమర్శలు చేయకూడదు. ఇది పరిపాలనా వ్యవస్థను దెబ్బతీస్తుంది.

జి.మల్లికార్జున, రాపూరు.

## ట్రాఫిక్ పట్టించుకోండి!

నెల్లూరునగరంలో ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రమవుతుంది. ముఖ్యమైన కూడళ్లలో తగినంత పోలీసు సిబ్బంది లేకపోవడం మూలంగా ట్రాఫిక్‌జామ్ అవుతుంది. నగరంలో ఎక్కడ పడితే అక్కడ సిటీబస్సులు, ఆటోలు ఆపడం, కార్లు, బైకులు పార్కింగ్ చేయడం కూడా ట్రాఫిక్ సమస్యను పెంచుతుంది. ఎస్పీగారు సీరియస్‌గా తీసుకుని ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టాల్సివుంది. అలాగే నెల్లూరు జంట ఎమ్మెల్యేలు కూడా ట్రాఫిక్ సమస్యను తీవ్రంగా తీసుకోవాలి. పెద్దపెద్ద ఐల్యాండ్‌లను కుదించి రోడ్లను వెడల్పు చేసేందుకు శ్రీకారం చుట్టాలి. ఆక్రమణలను పూర్తిగా తొలగించాలి.


ఎస్.కె.కాలేషా, నెల్లూరు.

## 'ప్రభా'తం

ఒక అంకం ముగిసింది. ఒక అధ్యాయం మొదలైంది. ఎన్డీఏ కూటమిలో, సొంత పార్టీలో అగ్రనేతలు చాలామంది వ్యతిరేకిస్తున్నా కూడా 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచార బాధ్యతలను నరేంద్రమోడీకి అప్పగించడం ద్వారా భారతీయ జనతాపార్టీ వ్యూహాత్మకమైన ముందడుగు వేసింది. సగటు బీజేపీ కార్యకర్తలు, దేశంలో అధికశాతం మంది ప్రజలు దేనికైతే ఎదురుచూస్తున్నారో, ఆ నిర్ణయం తీసుకోవడం ద్వారా బీజేపీ ఎన్నికల సంగ్రామంలో మొదటి అడుగును విజయవంతంగా వేయగలిగింది.

పరిపాలనా దక్షతలో, నాయకత్వ సమర్థతలో తానేంటో నిరూపించుకున్న గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీకి ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించకుండా గోవాలో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు ముగిసివుంటే, ఆ సమావేశాలు నిష్ఫలంగానే మిగిలేవి. పార్టీలో అంతర్యుద్ధం అలాగే కొనసాగి, కార్యకర్తలలో సైతం అంతర్మథనం మొదలయ్యేది. పార్టీకి దిశానిర్దేశం కరువయ్యేది.

ఈరోజు దేశంలో అత్యధిక ప్రజాదరణ కలిగిన నాయకుడు నరేంద్ర మోడీ! ప్రజాదరణలో ఆయన ఇందిరాగాంధీ కుటుంబాన్ని మించిపోయాడు. వాజ్‌పేయి తర్వాత జాతీయస్థాయిలో ఇమేజ్ తెచ్చుకున్న రెండో నెహ్రూయేతర నాయకుడు మోడీ! ముఖ్యమంత్రిగా వుంటూ జాతీయస్థాయిలో పాపులర్ అయిన నాయకుడు. గుజరాత్‌ను అభివృద్ధి చేసాడు కాబట్టి ఆ రాష్ట్ర ప్రజలు మోడీనే ముఖ్యమంత్రిగా మళ్ళీ మళ్ళీ గెలిపించుకుంటుండడంలో ఎలాంటి ప్రత్యేకత లేదు. గుజరాత్ అభివృద్ధిని హర్షిస్తున్న దేశప్రజలు ఎక్కువశాతం మంది ఆయన నాయకత్వాన్ని కోరుకుంటుండడమే ఇక్కడ ప్రత్యేకత.



### సరైన నిర్ణయం

అద్వానీ వంటి సీనియర్లు వ్యతిరేకిస్తున్నా నరేంద్ర మోడీని ఎన్నికల ప్రచార సారథిని చేసి బీజేపీ ఒక సాహసోపేత నిర్ణయం తీసుకుంది. పార్టీ ఆయన నాయకత్వాన్ని నమ్మింది. ఆ నమ్మకాన్ని నరేంద్ర మోడీ ఎంతవరకు నిలబెట్టుకుంటాడో చూడాలి!

మోడీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పలు సర్వేలు స్పష్టం చేసాయి. కాని బీజేపీలో అగ్రశ్రేణి నాయకులు మాత్రం ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ వచ్చారు. బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ ఈ వరుసలో ముందున్నారు. గుజరాత్‌తో పాటు మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో జరుగుతున్న అభివృద్ధిని కూడా పలుసార్లు ప్రస్తావించిన అద్వానీ మోడీని ఒక సాధారణ సీఎంగా చూపే ప్రయత్నం చేశారు. అయితే మోడీయిజం ముందు ఇంకే ముఖ్యమంత్రి నిలవలేకపోయాడు. అంతేకాదు, ఇటీవల గుజరాత్‌లో జరిగిన ఉపఎన్నికలలోనూ బీజేపీ క్లీన్‌స్వీప్ చేయడం మోడీకి కలిసొచ్చింది. ప్రజలలో ఆయనకున్న ఇమేజ్‌ను వాడుకోవడానికి ఆయనకు ప్రచార బాధ్యతలు అప్పగించడమే సముచిత నిర్ణయమని పార్టీ జాతీయ కార్యవర్గం భావించి ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

గోవా జాతీయ కార్యవర్గ సమావేశాలకు అద్వానీ సహా పలువురు సీనియర్ నేతలు గైర్హాజరయ్యారు. అనారోగ్య కారణాలవల్ల తాను రాలేకపోయానని అద్వానీ అంటున్నా, అసలు కారణం మోడీ పట్ల వ్యతిరేకతే! ఈ సమావేశాలలో మోడీకి ప్రచార బాధ్యతలు అప్పగిస్తారని తెలిసే ఆయన గైర్హాజరైనట్లు తెలుస్తుంది.

అద్వానీతో పాటు ఇంకొందరు సీనియర్ నేతలు అసంతృప్తిగా వున్నా రేపటి ఎన్నికలలో మోడీ సారథ్యంలోనే పార్టీకి భవిష్యత్ వుంటుందని భావించబట్టే ఆయనకు పగ్గాలు అప్పగించడం జరిగింది. మోడీని సారథి చేయడం వెనుక సంఘ్ పరివార్ మద్దతు వుండడం సర్వసాధారణమే.

అయితే మోడీ నియామకం ఇష్టంలేని అద్వాని పక్కరోజే పార్టీలోని తన అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నట్లు లేఖను పార్టీ అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్‌కు పంపించారు. అద్వానీ అలకతో పార్టీలో ప్రకంపనలు రేగాయి. బీజేపీలో రెండు శిబిరాలు ఏర్పడ్డాయి. అద్వాని అనుకూలవర్గమంతా ఆయనకు మద్దతుగా నిలిచింది. మోడీ వర్గం ఆఘమేఘాలమీద అద్వానీ ముందు క్యూకట్టి ఆయనను శాంతింపజేసి రాజీనామాను ఉపసంహరింపజేసింది. దీంతో బీజేపీలో రేగిన స్వల్ప అంతర్గత కలహాలకు తెరదించినట్లయ్యింది.

ఇక మోడీ నియామకం పట్ల అద్వానీలో అసంతృప్తి వుండడం తప్పులేదు. ఈరోజు అద్వానీ అనే అతను లేకుంటే బీజేపీ లేదు. రెండు సీట్లున్న బీజేపీని రెండువందల సీట్లకు చేర్చిన ఘనత ఆయనది. పార్టీ కోసం ఆయన కష్టపడ్డాడు. పార్టీకి దిశ, దశ అన్నది కొరవడిన తరుణంలో అయోధ్య అంశాన్ని అస్త్రంగా మలచి ప్రజల మీదకు సంధించాడు. రామరథయాత్ర పేరుతో దేశమంతా తిరిగి బీజేపీకి బలమైన శ్రేణులను ఏర్పాటు చేసాడు. బీజేపీకి వాజ్‌పేయి, అద్వానీలు రెండు కళ్లు. వాజ్‌పేయి ప్రధానిగా పని చేసారు. అద్వానీ ఉపప్రధానికే పరిమితమయ్యారు. దేశానికి ప్రధాని కావాలన్న ఆయన కల నెరవేరలేదు. 2009లో ఆయన సారథ్యంలోనే బీజేపీ ఎన్నికలను ఎదుర్కొంది. ఘోరపరాజయాన్ని చవిచూసింది. ఆ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి గెలిచివుంటే అద్వానీయే ప్రధాని. ఇందులో సందేహం లేదు. కాని ఆయన ప్రచార సారథ్యంలో పార్టీ గెలవలేదు. ఇక్కడితోనే ఆయన ఇమేజ్ ఆగిపోయింది.

కాగా గత 5ఏళ్ల కాలంలో మోడీ ఇమేజ్ పెరుగుతూ వస్తుంది. ముఖ్యంగా కేంద్రంలోని యూపీఏ పనితీరు అధ్వాన్నంగా మారడంతో అధికశాతం మంది ప్రజలు మోడీవైపు మొగ్గు చూపుతున్నారు. దేశంలో పెరిగిన అవినీతి, పెరుగుతున్న ధరలు, తగ్గని ద్రవ్యోల్బణం, బయటపడుతున్న వరుస కుంభకోణాలు... ప్రజలకు కాంగ్రెస్ అంటేనే విరక్తి పుట్టింది. ఈ దశలో వీటిని అధిగమించి గుజరాత్ అభివృద్ధి చెందడంతో అదే తరహా మోడీ పాలనను దేశమంతా కోరుకుంటున్నారు ప్రజలు.

ఎన్నికల బాధ్యతలు చేపట్టగానే మోడీ సక్సెస్ అయినట్లు కాదు. ఆయనకు మద్దతుగా వుండేవాళ్లు ఎలాగూ వున్నారు. తన శత్రువులను, తన పట్ల అసంతృప్తితో వున్న వాళ్లను కూడా ఆయన తనవైపు మార్చుకోవాలి. ఈ దేశంలో భాగంగా వున్న మైనార్టీలకు తన మీద నమ్మకం కల్పించాలి. మతాలకతీతంగా తన నాయకత్వం వుంటుందని నిరూపించుకోవాలి.

## 'అంతర్'జాతీయం

- చైనా ప్రశాంతంగా, ప్రపంచ శక్తిగా ఎదగడాన్ని స్వాగతిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ఒబామా పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు జిజిన్‌పింగ్ రెండురోజులు అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఒబామాతో ఆయన సమావేశమయ్యారు. చైనా అభివృద్ధి ఆ దేశానికే కాకుండా అమెరికాకు, ప్రపంచానికి కూడా మేలు చేస్తుందని ఒబామా అన్నారు.
- భవిష్యత్ యుద్ధాలను దృష్టిలో పెట్టుకుని రోబో సైనికులను తయారు చేస్తున్నట్లు డిఆర్‌డిఓ చీఫ్ అవినాశ్‌చందర్ తెలిపారు. ఈ రోబోలు శత్రువుకి, మిత్రుడికి మధ్య తేడాలను గుర్తించగలవని, నియంత్రణరేఖ వంటి క్లిష్టమైన యుద్ధ క్షేత్రాలలో వీటిని మోహరించి, విలువైన మానవప్రాణాలకు ముప్పు లేకుండా చేయవచ్చన్నారు.
- దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా ఆరోగ్యం విషమంగా వుంది. ఆయన వయసు 94ఏళ్లు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌తో ఆయన బాధపడుతున్నారు.
- గత నెలలో చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దాడిలో తీవ్రంగా గాయపడిన మాజీ కేంద్రమంత్రి వి.సి.శుక్లా(84) 11వ తేదీ మరణించారు. ఇందిరా, రాజీవ్‌ల హయాంలో ఆయన కేంద్రమంత్రిగా పనిచేసారు.
- భారత్‌తో సహా ఇతర ప్రాంతీయ దేశాలతో సంబంధాలను మెరుగుపరుచుకుంటామని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ ఆలీ జర్దారీ పేర్కొన్నారు. 10వ తేదీ ఆ దేశ పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కాశ్మీర్, ఇతర సమస్యలకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొంటామని, తమ నేలను ఉగ్రవాదులకు వేదిక కానివ్వబోమన్నారు.
- మావోయిస్టు సిద్ధాంతం ప్రజాస్వామ్య దేశానికి అత్యంత ప్రమాదకరమని ప్రధాని మన్మోహన్‌సింగ్ పేర్కొన్నారు. 10వ తేదీ ఢిల్లీలో నక్సల్స్ సమస్యపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ మావోయిస్టు సిద్ధాంతాన్ని వ్యతిరేకించే విషయంలో ఏ మాత్రం రాజీపడకూడదన్నారు.
- ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ సెమీస్‌కు దూసుకెళ్ళింది. వరుస మ్యాచ్‌లలో భారత్ దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో విజయం సాధించి, మూడో మ్యాచ్‌తో సంబంధం లేకుండానే సెమీస్‌కు చేరింది.

## వార్త వ్యాఖ్య

వార్త :- జగన్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలం. - వి.హెచ్.హనుమంతరావు.
వ్యాఖ్య :- **అవినీతి కుంభకోణాలు చేయడంలో మాత్రం సక్సెస్ అయ్యింది.**

వార్త :- రాష్ట్రంలో 'చంద్రకిరణ్'ల ప్రభుత్వం. - కేటీఆర్.
వ్యాఖ్య :- **కాంగ్రెస్‌ను కాపాడుతున్నందుకు చంద్రబాబుకు కూడా ఓ ఆర్నెల్లు సీఎం ఛాన్సిస్తేపోలా!**

వార్త :- సంచి బాగుంది... సరుకులే బాగోలేదు. - అమ్మహస్తంపై మంత్రి కన్నాకు మహిళ ఫిర్యాదు.
వ్యాఖ్య :- **మేడిపండు చూడ మేలిమై వుండు... పొట్టవిప్పి చూడ పురుగులుండు... వేమన పద్యం చదవలేదా?**

వార్త :- సీబీఐ కాంగ్రెస్ చేతిలో కీలుబొమ్మ. - షర్మిల
వ్యాఖ్య :- **వాళ్ళ డ్యూటీయే అధికారపార్టీ సేవ.**

వార్త :- నవంబర్‌లో ఎన్నికలు వచ్చే అవకాశం. - ఎంపీ రాయపాటి.
వ్యాఖ్య :- **ఎదురుచూస్తున్నట్లున్నారే...**

వార్త :- అవినీతి కిటుకులన్నీ తెలిసిన కెవిపిని అరెస్ట్ చేయరేం? - దేశంనేత తుమ్మల.
వ్యాఖ్య :- **కిటుకులన్నీ తెలుసుకాబట్టే ఉపయోగపడతాడని అరెస్ట్ చేయడం లేదు.**

వార్త :- తెలంగాణపై తీర్మానం వుండదు... చర్చ మాత్రమే. - తేల్చిచెప్పిన కాంగ్రెస్.
వ్యాఖ్య :- **చర్చలంటే ఎంతకాలమైనా సాగదీయొచ్చు కదా!**

వార్త :- రాష్ట్రంలో మోడీ ప్రభావం వుండదు. - చంద్రబాబు.
వ్యాఖ్య :- **జగన్ ప్రభావం మాత్రమే ఉంటుందంటారు?**

వార్త :- బాబు చెప్పినట్లే కిరణ్ పాలన. - వై.యస్.విజయమ్మ
వ్యాఖ్య :- **ఖాళీగా వున్నాడని, బాబును ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నారేమో!**

వార్త :- నేనిప్పుడు స్వేచ్ఛాజీవిని. - డి.ఎల్.
వ్యాఖ్య :- **ఎవరినైనా ప్రశాంతంగా తిట్టొచ్చు.**

PDF Compressor Free Version



# ఉచ్చులో దాసరి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వాన్ని చిక్కుల్లో పెట్టిన బొగ్గు కుంభకోణం మరోమలుపు తిరిగింది. సాక్షాత్తు ప్రధానమంత్రి కార్యాలయానికే సంబంధముందంటూ ఆరోపణలు వచ్చిన ఈ కుంభకోణంలో మాజీ కేంద్రమంత్రి, దర్శకరత్న దాసరి నారాయణరావు పాత్ర కూడా వుందంటూ సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా తన మీద కక్షకొద్దే కేంద్రమంత్రి చిరంజీవి ఈ పని చేయించాడని దాసరి వాదిస్తున్నారు.

2004-08ల మధ్య దాసరి నారాయణరావు కేంద్ర బొగ్గుగనులశాఖ సహాయ మంత్రిగా పని చేశారు. ఈ సమయంలో జరిగిన 216 బొగ్గు గనుల కేటాయింపుల్లో అవకతవకలు జరిగినట్లు 'కాగ్' పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. కేంద్ర విజిలెన్స్ కమీషన్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన 'కాగ్' తన తుది నివేదికలో 1,85,591కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు తేల్చింది. మొత్తం 216గనుల్లో 7గనులు జిందాల్ గ్రూప్‌కు దక్కాయి. వాటిలో 5 గనులు దాసరి హయాంలో కేటాయించినవే! దీనికి ప్రతిఫలంగా జిందాల్ కంపెనీ ద్వారా దాసరికి చెందిన సౌభాగ్య మీడియాకు 2.25కోట్లు పెట్టుబడిగా వచ్చాయి. 2008 డిసెంబర్‌లో జిందాల్‌కు చెందిన న్యూఢిల్లీ ఎస్టిమ్ సంస్థ లిస్టెడ్ కంపెనీ అయిన సౌభాగ్య మీడియా షేర్లను స్టాక్ ఎక్సేంజ్‌లో ట్రేడ్ అవుతున్న ధర కంటే నాలుగు రెట్లు అధికంగా వెచ్చించి కొనుగోలు చేసింది.

బొగ్గు కుంభకోణం, 2జీ స్పెక్ట్రంను మించిపోవడంతో దేశమంతా రాద్ధాంతం జరిగింది. ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రధాని రాజీనామాకు విపక్షాలు పట్టుబట్టాయి. ఈ కుంభకోణంలో పిఎంఓ కార్యాలయంపైనే ప్రధాన ఆరోపణలున్నాయి. అయితే సిబిఐ ఈ కేసు విచారణలో ముందడుగు వేస్తూ, అప్పట్లో బొగ్గుగనుల సహాయమంత్రిగా పనిచేసిన దాసరిపై పంజా విసిరింది. ఆయన కార్యాలయాలు, ఇళ్లలో సిబిఐ సోదాలు జరిగాయి. దాసరిపై సెక్షన్-120బి రెడ్‌విత్ ఐపిసి, సెక్షన్-420, అవినీతి నిరోధక చట్టం సెక్షన్13(1)(డి) కేసులను నమోదు చేసారు. ఈ కేసులు, విచారణ, ఆధారాలను బట్టి చూస్తుంటే దాసరి అరెస్ట్‌వరకు వ్యవహారం నడిచే అవకాశముంది.

ఈ కేసుపై దాసరి తీవ్రంగా స్పందిస్తున్నారు. దీని వెనుక చిరంజీవి కుట్ర వుందనేది ఆయన అనుమానం. చాలాకాలంగా ఈ ఇద్దరికీ పడడం లేదు. పరోక్షంగా విమర్శలు చేసుకున్న సందర్భాలూ వున్నాయి. కాంగ్రెస్‌లో ఇప్పుడు చిరంజీవి యాక్టివ్‌రోల్ పోషిస్తున్నారు. దాసరి సైలెంట్‌గా వున్నారు. అధిష్టానం వద్ద చిరుకు పలుకుబడి వుంది. తనకున్న పరపతితోనే ఆయన దాసరిని ఇరికించారనే వార్తలొస్తున్నాయి. అయినా కేసులో నిజముంది. ఆయన అవకతవకలకు పాల్పడింది స్పష్టంగా కనిపిస్తుంది. చట్టానికి తన పనితాను చేసుకునే అవకాశం కల్పిస్తే పని చేయకుండా వుంటుందా?

# రాష్ట్రంలో జగన్ వేడి

(మొదటిపేజీ తరువాయి)

గోవాలో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు రాజకీయాలలో సంచలనాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాయి. గోవా వేదికపై నరేంద్రమోడీని బీజేపీ ఎన్నికల ప్రచార సారధిగా నియమించడం జరిగింది. మోడీ నియామకంతో పలు సంచలన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అద్వానీ అలిగి రాజీనామా చేయడం, బీజేపీ నేతలంతా బుజ్జగించే సరికి అలకతీరడం తెలిసిందే! ఇక మోడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న దళ్(యు) బీజేపీతో తెగదెంపులకు సిద్ధంగా వుంది.

కాని ఇవన్నీ కూడా ప్రజలను ప్రభావితం చేయలేవు. దేశంలో ఎక్కువశాతం మంది ప్రజలు సమర్ధవంతమైన, అవినీతిరహిత మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ పరంపరలో మన రాష్ట్రంలోనూ మోడీ ప్రభావం కనిపిస్తుండడం విశేషం. దేశ నిర్మాణాత్మకమైన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్న మేధావులు, విద్యావంతులు, ముందుచూపున్న వ్యక్తులు, పారిశ్రామికవేత్తలు, మధ్యతరగతి ప్రజలు మోడీ నాయకత్వాన్ని ఆహ్వానిస్తున్నారు. మోడీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే లోక్‌సభలో బీజేపీకి ఓటేయాలనే ఆలోచన చాలామందిలో వుంది. యువత ఎక్కువగా మోడీ విధానాలవైపు మొగ్గుచూపుతున్నారు. అలాగే అసెంబ్లీకి మాత్రం జగన్ హవా కొనసాగుతుంది. దేశ ప్రధానిగా నరేంద్రమోడీని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌ను చూడాలనేది ప్రజల ఆకాంక్ష.

రేపటి ఎన్నికలు వ్యక్తుల ప్రాధాన్యత మీద జరగబోతున్నాయి. పార్టీలకంటే కూడా వ్యక్తిగత ఛరిష్మాగల నాయకులు దేశ, రాష్ట్ర రాజకీయాలను ఒంటిచేత్తో తిప్పబోతున్నారు.

# ఏపాటి... దగ్గుపాటి

(మొదటిపేజీ తరువాయి)

తిరిగి తానే పోటీ చేయాలని సుబ్బరామిరెడ్డి భావిస్తున్నారు. ఎందుకంటే విశాఖ మీద ఆయనకున్న అభిమానం అటువంటిది. విశాఖ అభివృద్ధి కోసం ఇంతవరకు ఎవరన్నా పనిచేసారంటే అది టీఎస్ఆర్! ఈ నాలుగేళ్లలో ఎంపీగా, కేంద్రమంత్రిగా పురందరేశ్వరి విశాఖకు చేసిందేమీ లేదు. అయినా దగ్గుపాటి దంపతులు విశాఖకు సుబ్బరామిరెడ్డి చేసిందేమీ లేదంటున్నారు. విశాఖకు సుబ్బరామిరెడ్డి ఏం చేసాడో తెలుసుకోవాలంటే వీళ్లు ప్రజల్లోకి వెళ్లి కదిలించాలి. ఏ.సి గదుల్లో కూర్చుని విలేకరుల సమావేశాలు పెట్టి మాట్లాడితే సరిపోతుందా? అయినా విశాఖ సీటు ఎవరిదనేది తేల్చాల్సింది కాంగ్రెస్ అధిష్ఠానం, దగ్గుపాటి దంపతులు కాదు. టీఎస్ఆర్ ఈసారి విశాఖ నుండి పోటీ చేస్తాననగానే దగ్గుపాటి దంపతులు భుజాలు తడుముకోవడం, ఆయనపై బురదచల్లడం వారి అవివేకానికి నిదర్శనం. టిఎస్ఆర్ విశాఖలో పోటీచేస్తాననగానే దగ్గుపాటి దంపతులు ఆయన మీద ఆక్రోశం వెళ్లగక్కారు. అభాండాలు వేసారు. నిగ్గుమాలిన ఆరోపణలు చేసారు. ఎవరిచేతా ఏరోజూ ఒక్క మాట అనిపించుకోని టీఎస్ఆర్ వీరి తీరుతో మనస్తాపం చెందాడు. అజాతశత్రువు ఆగ్రహించాడు. దగ్గుపాటిపై పరువునష్టందావా వేసాడు. వారికి నోటీసులు కూడా పోయాయి.

టీఎస్ఆర్ - దగ్గుపాటిల మధ్య పోరు తారాస్థాయికి చేరింది. వ్యక్తిత్వం, పరోపకారం, విలువలే ప్రాణంగా బ్రతుకుతున్న టీఎస్ఆర్‌కు పలు పార్టీలు మారి, విలువలను పణంగా పెట్టిన దగ్గుపాటి దంపతులు ఏ మాత్రం సాటిరారు.

# నింగిని తాకుతున్న నిత్యావసర వస్తువుల ధరలు

## బెంబేలెత్తుతున్న సగటుజీవి

ఈ భూమ్మీద సగటుజీవి బతికేది గగనమైపోతుంది. కడుపునిండా మూడు పూటలా తినే పరిస్థితి లేదు. నిత్యావసర ధరలు నింగిని తాకుతున్నాయి. ఏది పట్టుకున్నా ధరలు మండిపోతున్నాయి. అప్పులు చేస్తేగాని కుటుంబాలు గడవని పరిస్థితి. అనూహ్యంగా పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారు. మూలిగేనక్కమీద తాటికాయపడ్డట్టు స్కూలు ఫీజులు చుక్కలు చూపుతున్నాయి. దానికితోడు పాఠశాల పుస్తకాలు, సామాగ్రి, యూనిఫాం తదితరాలు రెట్టింపయ్యాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఏం చెయ్యాలో అర్థం కాని పరిస్థితులు జనం విలవిల్లాడుతున్నారు. రోజురోజుకు నిత్యావసరధరలు ఆకా శాన్నంటుతున్నాయి. దీనికి తగ్గట్టు ఆదాయ వనరులు పెరగడంలేదు. దీంతో సగటు జీవి ఏమీ చెయ్యలేని స్థితిలో తలపట్టు కుంటున్నాడు. నిత్యావసరధరలు కొనలేక అవస్థలు పడుతుంటే, దీనికితోడు కూరగాయల ధరలు కూడా భారంగా మారాయి. పెరిగిన ధరలను చూసి ప్రజలు గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తోంది. గత 5, 6 నెలల్లో ప్రతి వస్తువుధర రెట్టింపయ్యింది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలపై పెను భారం పడింది. మార్కెట్లు, వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచడమే కాకుండా తప్పుడు తూకాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. అధికారులు కూడా పట్టించుకోని పరిస్థితి. వందరూపాయలు రూపాయితో సమానమయ్యింది. ఏం చేయాలో తెలియని పరిస్థితిలో జనం కొట్టుమిట్టాడుతున్నారు.

# ప్రజలు ఎవరిని తరిమి కొడతారో చూద్దాం

డాక్టర్ అనిల్‌కుమార్‌యాదవ్



"ప్రజాదీవెన" అందుకుంటున్న వైయస్సార్సీపీ నగర సమన్వయకర్త డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్ ఈనెల 9న నెల్లూరు రామ్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీచరాజకీయానికి నిదర్శనంగా నిలిచే ఆనం వివేకానందరెడ్డి ఒకప్పుడు దివంగతనేత వైయస్సార్‌ను మా దేవుడు, పెద్దన్నలాంటి వారు అని చెప్పి, అదే నోటితో ఇపుడు వైయస్సార్‌ను ఆయన కుటుంబాన్ని విమర్శించడం విశ్వాసఘాతుకానికి నిదర్శనమన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎంతకైనా తెగించే వివేకానందరెడ్డి తమనుద్దేశించి సరుడు లాక్కొని వెళ్తారనడం దెయ్యాలు వేదాలు వల్లించడం లాగుందని నెల్లూరులో ఆడవాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గడపగడపకు తామెళ్తుంటే ప్రెస్‌మీట్‌లో ఆనం మమ్మల్ని తరిమి కొట్టమని మాట్లాడడం విడ్డూరంగా వుందన్నారు. ప్రజల్లోకి వస్తే ఎవరిని తరిమికొడతారో చూద్దామని ఎద్దేవా చేసారు. కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు ముక్కాల ద్వారకానాథ్, ముప్పసాని శ్రీనివాసులు, సంక్రాంతి కల్యాణ్, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మట్టిరాము, దేవరం వెంకట్రావు, ఉప్పాల శేషుగౌడ్, రాజ, పత్తిశేఖర్, గిరి, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోకలితో కొట్టి చంపారు

- శివప్రసాద్‌ను చంపింది అత్త, భార్యే
- వీడిన హత్యకేసు మిస్టరీ

నెల్లూరు నగరం రామ్మూర్తినగర్‌లో హత్యకు గురైన ఓ వ్యక్తి కేసును పోలీసులు ఛేదించారు. అత్త, భార్య కలసి రోకలితో కొట్టి చంపారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు బాలాజీనగర్ సిఐ మంగారావు ఆధ్వర్యంలో నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి మంగళవారం రాత్రి తన కార్యాలయంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. నెల్లూరు నగరం చాకలివీధికి చెందిన ఏటూరు శివప్రసాద్, తనూజ తమ ఇద్దరు కుమార్తెలతో కలసి రామ్మూర్తినగర్‌లోని పినాకిని అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాటులో బాడుగకు ఉంటున్నారు. శివప్రసాద్ గతనెల 23న పెద్దకుమార్తె స్వాప్నికకు పెళ్ళిచేసాడు. పెళ్ళి ఖర్చులకోసం కనిగిరికి చెందిన తన అత్త సీతమ్మ(భార్య తల్లి)ను 2లక్షల అప్పు అడిగాడు. తన వద్ద అంత డబ్బులేదని ఇంటి పత్రాలిస్తే కుదవపెట్టి తెచ్చిస్తానని తెలిపింది. అందుకు సమ్మతించిన శివప్రసాద్ ఇంటి పత్రాలను అత్తకు ఇచ్చాడు. కాని ఆమె ఇంటి పత్రాలను తన వద్దనే ఉంచుకుని కనిగిరికి చెందిన శివరామయ్య అనే వ్యక్తి దగ్గర తన నగలు కూతురు తనూజ నగలను కుదవపెట్టి 3లక్షలు అల్లుడికి ఇచ్చింది. కూతురి పెళ్ళి రోజు భార్య నగలు పెట్టుకోకపోవడాన్ని గమనించి నిలదీయగా అమ్మ వద్ద ఉన్నాయని చెప్పింది. అత్తను అడిగితే ఊర్లో మరిచిపోయి వచ్చానని అబద్ధం చెప్పింది. దీంతో అతను రోజూ మద్యం తాగి భార్య, అత్తను మానసికంగా శారీరకంగా హింసించేవాడు. ఈనెల 4న అర్ధరాత్రి దాటాకా మద్యం మత్తులో వారిని తిట్టాడు. అనంతరం పడకగదిలో నిద్రపోతుండగా భార్య తనూజ, అత్త సీతమ్మ కలసి రోకలి బండతో కొట్టి చంపేశారు. దీనిపై సిఐ మంగారావు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి వారిరువుర్ని అదుపులోకి తీసుకొచ్చి తమదైన స్టైల్లో విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేశారు. కేసును ఛేదించినందుకు సిఐ మంగారావు, ఎస్సై బాషా, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# గ్రామపంచాయితీల రిజర్వేషన్లు ఖరారు

**స్టీలకు 86, ఎస్సీలకు 196, బీసీలకు 205, జనరల్ 453, మొత్తంలో మహిళలకు 469**

గ్రామ పంచాయితీల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నెల్లూరుజిల్లా కోటాను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జిల్లాలో మొత్తం 940 గ్రామ పంచాయితీలుండగా, అందులో 487 పంచాయితీలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వు చేశారు. వీటిలో సగం మహిళలకు రిజర్వు చేసారు. ఈ నెల 15వ తేదీలోగా ఏయే పంచాయితీలు ఏ వర్గానికనేది కలెక్టర్ నిర్ణయిస్తారు. జిల్లాలో మొత్తం పంచాయితీలు 961 ఉండగా కొన్ని మునిసిపాలిటీలో విలీనమయ్యాయి. నెల్లూరు నగరపాలక సంస్థలో 15 గ్రామపంచాయితీలు కలిసిపోయాయి. కావలిలో, ఆత్మకూరులో మూడేసి చొప్పున విలీనమయ్యాయి. నాయుడుపేట, సూళ్లూరుపేట మునిసిపాలిటీలుగా ఏర్పడ్డాయి. ప్రస్తుతమున్న 940గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరిపేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

జిల్లాలోని మొత్తం పంచాయితీల్లో 86పంచాయితీలను ఎస్టీలకు కేటాయించారు. వీటిలో 43పంచాయితీల్లో ఎస్టీ మహిళలే పోటీకి అర్హులు. మిగిలిన 43లో మహిళలు లేదా పురుషులు ఎవరైనా పోటీ చేయవచ్చు. జిల్లాలో ఎస్సీలకు మొత్తం 196గ్రామపంచాయితీలు కేటాయించారు. వీటిలో 98పంచాయితీలు మహిళలకు కేటాయించారు. బీసీలకు 205 పంచాయితీలు రిజర్వు చేసారు. వీటిలో మహిళలకు 102 కేటాయించారు. మొత్తం ఈ ప్రక్రియ ఈనెల 15వ తేదీలోగా పూర్తి కావలసివుంది.

# రంగడి హుండీ ఆదాయం

నెల్లూరు నగరం రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీతల్పగిరి రంగనాథస్వామికి హుండీల ద్వారా 5,41,894 రూ॥లు ఆదాయం లభించింది. భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. మార్చి నెల 22వతేదీ నుంచి మంగళవారం వరకు ఈ మొత్తాన్ని భక్తులు హుండీల్లో వేశారు. బ్యాంకు అధికారులు నగదును ఆలయ ఖాతాలో జమచేశారు. దేవాదాయ, ధర్మదాయశాఖ నెల్లూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్ ఆలయ కార్యనిర్వహణాధికారి పాయసం నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు, కిషింధ సుదర్శనాచార్యులు, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విఆర్‌టి. రామమూర్తి పాల్గొన్నారు.

# నెల్లూరు కబుర్లు

## బళ్లు తెరచుకున్నాయి



వేసవిసెలవులు ముగిసాయి. బళ్లు తెరచుకున్నాయి. విద్యార్థుల ఆటలు బంద్ అయ్యాయి. 12వ తేదీ నుండే పిల్లలంతా బడిబాట పట్టారు. ఒకటిన్నర నెలగా తమకు సైతం వేసవి సెలవులన్నట్లు విశ్రాంతి తీసుకుంటున్న స్కూలు బస్సులు, వ్యాన్‌లు రోడ్లమీద కొచ్చాయి. యూనిఫారమ్‌లతో చిన్నారులు మళ్లీ కళకళలాడుతున్నారు. అమ్మ ఒడిని వదిలి చదువులు నేర్పే బడికి కదిలారు. స్కూల్ అనగానే విద్యార్థులకంటే వారి తల్లిదండ్రులకు టెన్షన్... కొత్తగా ఫీజులు, బస్సు ఛార్జీలు, కొత్త యూనిఫారం, పుస్తకాలు, స్టేషనరీ, బ్యాగ్‌లు, బూట్లు... ఈ నెల వచ్చే జీతాలు, ఆదాయాలు వీటికే సరిపోతాయి. వాస్తవంగా ఈ నెల 6వ తేదీనే ప్రైవేట్ పాఠశాలలు తెరవాల్సినప్పటికి ఎండల ధాటికి వాటిని కూడా 12వ తేదీకే తెరిచారు. జిల్లాలో 3564ప్రభుత్వ పాఠశాలలు, 670కు పైగా వున్న ప్రైవేట్ పాఠశాలలు 12వ తేదీ నుండి తెరచుకున్నాయి.



ఈ నెల 9వ తేదీన చిల్లకూరు మండలం వల్లిపేడులో జరిగిన గిరిజన సదస్సులో గిరిజనులు పట్టుకొచ్చిన చేపలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్.

## అసెంబ్లీకి పోతున్న వివేకా



నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు పోతున్నారు. అనారోగ్యం కారణంగా ఆయన ఆరు నెలలపాటు హైదరాబాద్‌లో ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది. మొన్నటి బడ్జెట్ సమావేశాలలో ఓటింగ్ కోసంగా ఆయన రెండురోజులే అసెంబ్లీకి వెళ్లారు. అది కూడా ఎక్కువసేపు వుండలేదు. ఇప్పుడు సమావేశాలకు పోవడమే కాకుండా తనదైన శైలిలో మాట్లాడుతున్నారు.

## రాజధానికి నెల్లూరు పోలీసు

అసెంబ్లీ బందోబస్తు దృష్ట్యా జిల్లా నుండి 200మంది పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లారు. అసెంబ్లీ ముట్టడికి టీఆర్‌ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం భారీబందోబస్తుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో అన్ని జిల్లాల నుండి పోలీసుసిబ్బందిని హైదరాబాద్ రప్పించారు.

ADMISSIONS GUIDELINES - 2013
B.E/B.Tech
(All Branches)
Chennai Top Colleges
98416 05100 (TN)
09866955333 (AP)

## పతనమైంది



ప్రధాన కారణం ప్రభుత్వ స్వార్థప్రభూతం (అధికస్వప్రయోజనార్థం).


ఉపకారం చేసిన కుటుంబానికి అపకారం చేస్తున్న ఈ అధర్మపాలన వయసు ఇక పదిసెలలే. ఉదా:

నిరపకారులకు మానసికంగానైనా అపకారం 'తల' పెడితే అతడు మన్నించినా ప్రకృతి (జగన్మాత) మన్నించదు. ఇది కుల, మత, వర్గ, ప్రాంత, కాలకల్పాదులకు మరియు అర్థికాధికారంగ బలానికి కూడా అతీతమైనట్టి కఠోర వాస్తవం. చెడు 'తల'పుల తీవ్రతను బట్టి తద్వారా వారు అనుభవించే కల'తల'ను బట్టి పాప ఫలముంటుంది. దాన్ని అనుభవించక తప్పదు. భూ'తల' మంతటిని తనొక్కడే పాలించాలనే దుస్సంకల్పం నుండి ప్రపంచ యుద్ధమే సంభవించి వందలాది దేశాల్లో, కోట్లాదిమంది మరణానికి కారకుడైన హిట్లర్ చివరికి ఏమి సాధించాడు? తన తుపాకి తూటాతో తన 'తల'ను తనే పేల్చుకున్నాడు. శివ తపోభంగమొనర్చి సాక్షాత్తు శ్రీమన్నారాయణ సుతుడే భస్మమైనాడు. రాజార్హతగల అన్నను చంపి, తండ్రిని బందీని చేసి, కుమారుణ్ణి గృహనిర్బంధిని గావించిన ఔరంగజేబు 'తల' నెరసిన ముదిమిలో, తేజోవిరాజితంగా వెలిగిన మొగల్ హయాం తన సుతుని పాలనలో పతనారంభాన్ని చూచి, మానసికంగా, శారీరకంగా క్రుంగి, కృశించి, నశించాడు. శివ భక్తుల్లో ప్రథమశిష్యుడిగా 'తల'మానికుడై తపో నిష్ఠాగరిష్ఠుడై ఆత్మలింగాన్నే గైకొన్న గైకసీనంద నాగ్రజుడైన రావణబ్రహ్మ జానకీ మాతను అపహరించి, చెరపట్టి 'తల'ంచి, సన్నిహితుల, సోదరుల, సు'తల' కడకు సతీహి'తల'ను సైతం పెడచెవినబెట్టి పై ఎర్రటి అక్షరాల నిండా కొవ్వు పేరుతోని శ్రీరామునితో కయ్యానికి దిగి విశ్వకర్మ వినిర్మితమైన సువర్ణ లంకను స్మశాన దొంకగా మార్చి కాష్టమైపోయాడు. సూక్తముక్తాయింపు... సత్‌చిత్తుల చిత్తాలను చిన్నబుచ్చకండి. చిత్రగుప్తుని చివరి చిట్టా పుట కూడా పట్టదు. ఇది అప్పటి అధికార, అర్థిక అహంకారాలకు వర్తించే వ్యాసం, చివరికి 10 'తల'ల రావణునితో సహా - ఇక ఇప్పటి ఈర్ష్యాపరుల నగనెంత? బ్లాక్‌మెయిలింగ్‌లతో న్యాయాధిపతుల చేతనే అన్యాయాలు చేయిస్తున్న పతితల నగనెంత?. వీరు ఆంగ్లేయుల పాలనలో వారికి సహకరించిన 'అంబి' లాంటివారు. ప్రతిపక్షాలతో పొత్తు కుదుర్చుకున్న తొత్తులు దేశద్రోహులు కారా? అయినా ధర్మం ముందు ధనం, దర్పం దిగదుడుపే. 44ఏళ్ళుగా నా ఓటు ఓటమెరుగదు. ఓటు తీసేసినా ఆదిపరాశక్తి భక్తుడనైన నా అంచనా అసత్యం కాబోదు, అమృతతుల్యమే.



డా॥ పెళ్లకూరు జె.పి.రెడ్డి M.B.B.S., FSI, FIC(U.S.A)
తొలి సెక్సాలజిస్ట్, నెల్లూరు.
మంగు, బొల్లి & మొటిమల మచ్చలకై
0861 - 2333666

## ఆన్‌లైన్‌లో... విజయడెయిరీ లావాదేవీలు



నెల్లూరు వెంకటేశ్వర పురంలోని విజయ డెయిరీ సమావేశమందిరంలో ఈ నెల 10న డెయిరీ పాలక మండలి సమావేశం జరిగింది. ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, యం.డి.కృష్ణ మోహన్‌రెడ్డి, డెయిరీ మాజీ ఛైర్మన్ గోపాల కృష్ణయ్యచౌదరి తదితర డైరెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో పాల పదార్థాలను నిల్వచేసేందుకు నూతన పాల శీతలీకరణ భవనాన్ని నిర్మించేందుకు నిర్ణయించారు. పాలు, పాల పదార్థాలకు సంబంధించిన లావాదేవీలను ఆన్‌లైన్‌లో జరిపేలా సాఫ్ట్‌వేర్ ఏర్పాటుకు తీర్మానించారు. మార్చి, ఏప్రిల్ నెలల ఆదాయం 38లక్షలు డెయిరీకి జమ అయిందని ఈ సందర్భంగా ఛైర్మన్ రంగారెడ్డి తెలిపారు.

## గురుకుల పాఠశాలల్లో లాటరీ పద్ధతిలో ప్రవేశం

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6,7,8 తరగతుల్లో మిగులు ఖాళీలను లాటరీ పద్ధతిలో పూర్తి చేస్తారు. వీటి కొరకు ఈనెల 19లోపు దరఖాస్తులు సమర్పించాలి, అవి అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో లభిస్తాయి. ఈ నెల 22న లాటరీ పద్ధతిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో వీటిలో ప్రవేశానికి విద్యార్థులను ఎంపిక చేస్తారు. 6,7,8, తరగతులలో బాలురకు 21, 23, 17, బాలికలకు 95, 94, 86 ఖాళీలున్నట్లు తెలిసింది.

## రైల్వే అధికారుల తనిఖీ

నెల్లూరు రైల్వేస్టేషన్‌ను మంగళవారం దక్షిణమధ్య రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శాస్త్రి, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ సత్యనారాయణలు తనిఖీ చేసారు. విజయవాడ నుండి కృష్ణపట్నం వెళుతూ వారు నెల్లూరు రైల్వేస్టేషన్‌కు వచ్చారు. ప్లాట్‌ఫారాలను, బుకింగ్ కౌంటర్‌లను తనిఖీ చేసారు. వారివెంట సూపర్‌వైజర్లు, నెల్లూరుస్టేషన్ మేనేజర్ షాజహాన్ కూడా వున్నారు.

## బకాయిలు చెల్లించని దుకాణాలకు తాళాలు

నెల్లూరు నగరపాలక సంస్థకు సకాలంలో బకాయిలు చెల్లించని పలు దుకాణాలను సోమవారం రెవెన్యూ అధికారులు మూయించి వాటికి తాళాలు వేశారు. నగరంలోని ట్రంకురోడ్డులో ఉన్న జెవిఆర్ కాంప్లెక్స్‌లో రెండు దుకాణాలు, సుబేదారుపేటలోని ఆదిమ జాతి సేవా సంఘానికి చెందిన 20దుకాణాలు, అదే ప్రాంతంలో కార్పొరేషన్‌కు చెందిన రెండు దుకాణాలు దీర్ఘకాలంగా బకాయిలు ఉండటంతో వాటిపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి చెంచయ్య మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని వాణిజ్య సముదాయాలకు సంబంధించి దాదాపు 50లక్షలు వరకు బకాయిలు ఉన్నాయన్నారు. ఎన్నిసార్లు నోటీసులు జారీచేసినా ప్రయోజనం లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీల్‌కుమార్, అజయ్, కృష్ణకిషోర్, కృష్ణంరాజు, బాలకృష్ణ, కృష్ణారావు, ప్రతాప్ పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



నందమూరి వంశాంకురం బాలకృష్ణ 53వ జన్మదినోత్సవాన్ని ఈనెల 10న నెల్లూరులో ఆయన అభిమానులు కోలాహలంగా జరిపారు. భక్తవత్సలనగర్‌లోని వాత్సల్య అనాథ బాలల ఆశ్రమంలో టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిల్లలచే కేక్ కట్ చేయించి అన్నదానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేద పిల్లల చదువుకోసం నిర్వహిస్తున్న సరస్వతీనిధికి 50వేల విరాళం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 2రోజుల్లో అనాథాశ్రమంల్లోని వృద్ధులకు వస్త్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కీలారి వెంకటస్వామి నాయుడు, వైవీ సుబ్బారావు, నూనె మల్లిఖార్జునయాదవ్, జలదంకి సుధాకర్, మండవ రామయ్య, ఆర్కేటీ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## "వాత్సల్య"లో సంపూర్ణమైన యోగాశిక్షణ



నెల్లూరు కొండాయపాలెంలోని వాత్సల్య అనాథాశ్రమంలో ఈ నెల 9న 40రోజుల పాటు బాల బాలికలకు ఇచ్చిన యోగా శిక్షణ ముగింపు సభలో సింహపురి వైద్య సేవా సమితి కార్యదర్శి నాగారెడ్డి హరికుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగా అత్యంత ప్రాముఖ్యత కలిగివుందని, పాశ్చాత్య దేశాలలో యోగా ప్రాధాన్యత గుర్తించడం పెరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తిని పెంపొందించుకొనేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. యోగా వలన చాలా వ్యాధులను రాకుండా మనల్ని కాపాడుకోవచ్చని అన్నారు. పిల్లలు యోగా నిత్యంచేస్తే ఏకాగ్రత పెరిగి విద్యాసంపద పెరుగుతుందని తెలిపారు. తదుపరి యోగా పోటీలలో గెలుపొందిన పిల్లలకు, 10వ తరగతి పరీక్షలలో మంచి ప్రగతిని సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో జనహిత గౌరవాధ్యక్షులు సామంతు గోపాల్‌రెడ్డి, అధ్యక్షులు బసిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు సి.హెచ్.వెంకటేశ్వరరెడ్డి, సహకార్యదర్శి టివిఎస్ దుర్గాప్రసాద్, కోశాధికారి ఏ.ఆదిశేషారెడ్డి, యోగా శిక్షకులు ముప్పిరాల నరసింహశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version





ఈ నెల 12వ తేదీన తడ మండలంలోని ఇరకం దీవికి పులికాట్ సరస్సులో పడవలో వెళుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి

## పాదయాత్ర చేసినంత మాత్రాన... సియుం కాలేరు

సింహపురి సమాచారం



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పాదయాత్రలు చేసినంత మాత్రాన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు సియం కాలేరని ఎస్సార్‌సిపి సిఈసి సభ్యుడు, సర్వేపల్లి నియో జకవర్గం సమన్వయకర్త కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ముత్తుకూరు మండలంలోని పొట్టెంపాడులో జరిగిన దీవెన యాత్రలో భాగంగా ఆయన మాట్లాడారు. వైఎస్సార్ పాద యాత్రలు చేసి జనం గుండె చప్పుళ్ళు విన్నారన్నారు. అందువల్లే ఎన్నికల్లో వైఎస్సార్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రిని చేసారని చెప్పారు. వైఎస్సార్ పాదయాత్ర చారిత్రాత్మకం అయితే బాబుయాత్రలు బూటకపు యాత్రలని ప్రజలు నమ్మడం లేదన్నారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సోదరి షర్మిల రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రెండువేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశంలో ఏ మహిళకూ సాధ్యంకాని రీతిలో సరికొత్త రికార్డు సృష్టించారన్నారు. పుట్టిన ఆడబిడ్డకు 18ఏళ్ళ తర్వాత లక్ష రూపాయలు ఇస్తామని సియం కిరణ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నారని, ఏడాది తర్వాత ఆయన ఎక్కడ ఉంటారో ఆయనకే తెలీదన్నారు. వైఎస్సార్ పథకాలను అమలుచేస్తున్నామంటూ పీసీసీ చీఫ్ బొత్స సత్యనారాయణ, ఆర్థికశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పదేపదే చెప్పుకొంటున్నారని, అయితే రాష్ట్రంలో ఒక్క పథకమైనా సక్రమంగా అమలవుతోందా అని ప్రశ్నించారు. దీవెనయాత్రలో వైఎస్సార్‌సిపి జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, జడ్‌పిటిసి మాజీసభ్యుడు దాసరి భాస్కర్‌గౌడ్, బందెల వెంకటరమణయ్య, నర్రా ఈశ్వర్‌రెడ్డి, పల్లంరెడ్డి వరదారెడ్డి, కొడవలూరు రామిరెడ్డి, నంగా చెంగారెడ్డి, ఈపూరు కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకుల్లో వసతుల ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ ధనుంజయరెడ్డి

నెల్లూరు జిల్లాలోని సహకార బ్యాంకుల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ బోర్డు సమావేశంలో తీర్మానించినట్లు డిసిసిబి ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి తెలిపారు. సోమవారం నెల్లూరులో జరిగిన బోర్డు సమావేశాలలో ఆయన మాట్లాడుతూ సహకార ఆస్తుల పరిరక్షణకు ప్రహరీలు నిర్మిస్తామన్నారు. ఆత్మకూరులో ఉన్న పది ఎకరాలు, వెంకటగిరిలోని 5కోట్ల స్థలాల చుట్టూ రక్షణగోడలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నాయుడుపేట బ్యాంకుకు భవన నిర్మాణాలు చేపట్టేలా తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఎరువుల సొసైటీని సహకార సొసైటీలోకి విలీనం చేస్తామన్నారు. తద్వారా లక్ష ఉన్న లావాదేవీలు 3లక్షల వరకు పెరుగుతుందని ఇది రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి వైస్‌ఛైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి సిఈవో రమణారెడ్డి, జిల్లా సహకార శాఖాధికారి సుబ్బారావు, సొసైటీల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అభాసుపాలైన 'అమ్మహస్తం'




ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మహస్తం ఆదిలోనే అభాసు పాలయింది. 292రూపాయలు ఖరీదైన తొమ్మిది రకాల నిత్యావసర సరుకుల్ని 185రూపాయలకే అందిస్తున్నామని, వినియోగదారుడు 107రూపాయలు లబ్ధిపొందుతారని పదేపదే మాధ్యమాల ద్వారా ఊదరగొడుతున్నా వాటిని కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపటం లేదు. తొమ్మిది రకాల సరకులు అని చెప్పటమే గానీ అన్ని రకాలు ఇవ్వటం లేదని, ఇచ్చేవి సైతం నాసిరకం సరుకులే అధికంగా ఉంటున్నాయని వినియోగదార్లు ఆరోపిస్తున్నారు. చింతపండు ప్యాకెట్టు మీద "విత్తులు లేని చింతపండు" అని ప్రకటించి వుంది. తీరా విప్పిచూస్తే పండుకంటే విత్తనాలే అధికంగా ఉన్నాయి. ఉన్న కాసింతపండైనా పరమ నాసిరకంగా వుందంటున్నారు. రాపూరు మండలంలో సబ్సిడీ ధరకు వచ్చే గోధుమలు గోధుమ పిండి స్టాక్‌లేక ఇవ్వలేదని డీలర్లు చెబుతున్నారు. ముఖ్యమైన విషయం అమ్మహస్తం సరుకులు కొనకపోతే నూనె, చక్కెర, బియ్యం, కిరోసిన్ ఇచ్చేది లేదు పొమ్మని డీలర్లు తెగేసి చెబుతున్నారు. ఈ ఒక్క సాదృశ్యం చాలు అమ్మహస్తం పట్ల వినియోగదార్లుకు ఎంత వైముఖ్యం ఉందో.

## ఆర్టీసి డిప్యూటీ సిటీఎంగా చంద్రశేఖర్

ఏపియస్ ఆర్టీసీ నెల్లూరు రీజియన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం పడుగుపాడులోని ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపులో కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం డిప్యూటీ సిటీఎంగా విధుల నిర్వహిస్తున్న డి.సామ్రాజ్యం జోనల్ వర్క్‌షాపుకు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌గా బదిలీ అయ్యారు.

## టెన్నికాయిట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవీంద్రబాబు

టెన్నికాయిట్ క్రీడా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రవీంద్రబాబు ఎంపికయ్యారు. హైదరాబాద్ లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇందులో రవీంద్రబాబుకు స్థానం లభించడంపై బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మూర్తి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సి.కొండలరావు హర్షం వ్యక్తం చేశారు.

## స్కానింగ్ సెంటర్లపై దాడులు

నెల్లూరు నగరంలోని పలు స్కానింగ్ సెంటర్లపై ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓ సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.

అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రిజిస్ట్రేషన్‌ను రెన్యువల్ చేయించుకోని రెండు సెంటర్లను సీజ్‌చేసారు. వీటిలో సంతపేట ఆంజనేయస్వామి వారి వీధిలోని స్వాతి స్కానింగ్ సెంటర్, సండేమార్కెట్ సమీపంలోని డా॥విజయలక్ష్మి ఫెర్టిలిటి క్లినిక్‌లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. స్వాతి స్కానింగ్ సెంటర్‌కు 2011వరకే అనుమతి వుంది. విజయలక్ష్మి క్లినిక్‌లోని సెంటర్‌కు అనుమతి ఈ ఏడాది జనవరితో పూర్తయింది. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి రెండు సెంటర్లను సీజ్ చేశారు.

అనంతరం ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓ సుధాకర్ మాట్లాడుతూ పలు స్కానింగ్‌సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు జరిపి, భ్రూణహత్యలను ప్రోత్సహిస్తున్నారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకు కఠినమైన చర్యలు తీసుకొంటున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్‌సెంటర్లును నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం జిల్లా ప్రోగ్రాం మేనేజింగ్ అధికారి డా॥పెంచలయ్య, ఎస్‌సిడి నోడల్ అధికారి డా॥ఈదూరు సుధాకర్, డెమో ఇన్‌చార్జి సుధామణి తదితరులు పాల్గొన్నారు. ఈ దాడులు తాత్కాలికమేనా? లేక ఇలాగే కొనసాగిస్తారా? అనేది చూడాలి.

## వదాన్యులకు వాకర్స్ అభినందనలు



వదాన్యులను అభినందిస్తున్న వాకర్స్ సభ్యులు

ఈ వేసవిలో ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో శిక్షణపొందిన క్రీడాకారులకు, పిల్లలకు వాకర్స్ అసోసియేషన్ దాతల సౌజన్యంతో పౌష్టికాహారాన్ని పంపిణీ చేసింది. దీనికితోడ్పడిన వదాన్యులను ఈ నెల 12న అసోసియేషన్ సభ్యులు కొనియాడారు. 500 క్యాన్ల మినరల్ వాటర్, పౌష్టికాహారం కొరకు రూ.1,50,000/- దాతలు వితరణ చేసారని, అటువంటి గొప్ప మనసు కలిగిన వారిని అసోసియేషన్ అధ్యక్షులు రాఘవేంద్రశెట్టి, కార్యదర్శి నలుబోలు బలరామయ్యనాయుడులు అభినందించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్‌డిఓ ఆర్.కె.ఎతిరాజ్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు దద్దోలు రమణయ్య, వి.నారాయణరావు, డా॥ దొరస్వామినాయుడు, కె.విజయభాస్కర్‌రెడ్డి, యం.ఎల్లారెడ్డి, డాక్టర్ కె.అంకిరెడ్డి, బి.శేషగిరిరావు, వి.రంగారావు, డాక్టర్ జి.వి.ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి పెంపుకు ఉచిత శిక్షణ

విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించడానికి తాము సిద్ధంగా వున్నామని మెమొరీ ట్రైనర్ ఎం.సనత్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల3 నుండి 10వరకు నెల్లూరులో వివిధప్రదేశాల్లో విద్యార్థులకు ఎలాచదవాలి, పునశ్చరణ, ఎక్కువ పదాలను లింక్‌పద్ధతి, పెగ్గ పద్ధతుల ద్వారా గుర్తుపెట్టుకోవడం వంటివి నేర్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని స్కూల్స్, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు ఉపయోగించుకోవాలని, వివరాలకు 94418 54387 నెంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.



PDF Compressor Free Version



## కదంబం

### అద్దం ఓ రాయని ఉత్తరం

సాగర్ శ్రీరామకవచం,
ఒంగోలు.

అద్దం బహుశ ఓ వీలునామా కావచ్చు
కన్నీటి చరిత్రకి పెంకుటిల్లు కావచ్చు
అయినా దుఃఖానికి అద్దం ఓ ఉపశమనం అనుకోను

............

బతికించటం నేర్పని అద్దాన్ని చూస్తే కోపంనాకు!
అయినా అద్దం ముందు నిలబడకుండా
బతుకు యుద్ధానికి పోలేని ప్రాచీనుడిని నేను
నన్ను నేను సరి చూసుకొనే సైనికుడ్ని నేను

............

బైటికి రాగానే తడిమే ఈ నేలలో నేను పసివాడ్ని!
నేలకీ పాలానికీ నీటికీ ఆకాశానికీ మధ్య
వేలాదే సూత్రమేదో బొడ్డుతాడులా మాయంచేసి
అద్దం మనల్ని నిరంతరం వెంటాడుతుంది

............

అద్దం ఏ అమ్మ కడుపులో పుట్టిందో పూర్వీకులని అడగాలి!

### డా॥రాధేయ కవితా పురస్కారం-2013

## కవితలకు ఆహ్వానం

ప్రముఖ కవి డా॥రాధేయ శిష్యులైన యువకవులు దోర్నాదుల సిద్ధార్థ, సుంకర గోపాల్, పెళ్ళూరు సునీల్‌లు ఆయన గౌరవార్థం ప్రవేశపెట్టిన డా॥రాధేయ కవితా పురస్కారం నాల్గవసంవత్సరం లోకి అడుగుపెట్టింది. ఈ సంవత్సరం కూడా పురస్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా వున్న కవులు నుంచి కవితలను వారు ఆహ్వానిస్తున్నారు. కవిత వున్న పేజీలో కవిపేరు, చిరునామా రాయకుండా హామీపత్రంలో జతచేసి పంపమని కోరుతున్నారు. న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కవితకు రూ॥2,116నగదు జ్ఞాపికతో సత్కరిస్తామని, కవితలు సామాజిక స్పృహ కలిగి వుండాలని వారు తెలిపారు. సుదీర్ఘ కవితలు పరిశీలించబడవని జూలై 31లోపు దోర్నాదుల సిద్ధార్థ, విటీఎస్ క్వార్టర్స్, యం.సి.పాళ్యం, పలమనేరు-517408, చిత్తూరుజిల్లా. చిరునామాకు కవితలు పంపమని కోరుతున్నారు.

వివరాలకు 94923 74787, 90447 76865 సెల్ నెంబర్లలో సంప్రదించగలరు.

## నిత్యాన్నదానానికి లక్ష విరాళం



నెల్లూరుజిల్లా సూళ్ళూరు పేటలో వెలసియున్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కిన్నెర గ్రాండ్స్ హోటల్ అధినేత బద్దెపూడి నిఖిల్‌రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేసారు. నిఖిల్‌రెడ్డి తాత బద్దెపూడి సీతారామిరెడ్డి జ్ఞాపకార్థంగా నగదు చెక్కును ఆదివారం ఆలయ పాలకమండలి ఛైర్మెన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 15నాటికి అన్నదాన పథకానికి సంబంధించి కోటిరూపాయల విరాళసేకరణ లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. లక్ష్యం పూర్తయిన తర్వాత దాని ద్వారా వచ్చే వడ్డీతో రోజూ వంద మందికి అన్నదానం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఊపూరు వేదగిరిరెడ్డి, బైరి పార్థసారథిరెడ్డి అయితా శ్రీధర్, డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణుయాదవ్, చిలకా యుగంధర్, అలవల సురేష్, అల్లూరు రమేష్‌రెడ్డి, వాకాటి బాబురెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గల్పిక

# ఫామ్‌ను చూపించడానికే వివేకా విమర్శలు

### భేతాళకథ

పట్టువదలని హైటెక్ విక్రమార్కుడు ఎర్లీమార్నింగ్ ఎయిట్‌థర్టీకల్లా నిద్రలేచాడు. ఆకలిగా వుండడంతో ముందు కడుపును లోడ్ చేద్దామని మురళీకృష్ణ హోటల్‌కెళ్లి పది ఇడ్లీల్లో నాలుగు బకెట్లు సాంబార్ కలుపుకుని తిన్నాడు. తర్వాత తన రూంకు వచ్చి అన్‌లోడింగ్‌తో పాటు ఇతర కార్యక్రమాలు ముగించుకుని రెడీ అయ్యాడు. ఆటో కోసం రోడ్డు మీదకు రాగానే పాతిక ఆటోలొచ్చి ఆయన ముందరాగాయి. మా ఆటో ఎక్కు... మా ఆటో ఎక్కు అని ఆటో వాలాలు చేయిపట్టుకుని గుంజుతుంటే చివరకి ఎలాగోలా కష్టపడి ఓ ఆటో ఎక్కాడు. విక్రమార్కుడు సీట్లో సర్దుకునే లోపే పెద్దాసుపత్రి రావడంతో దిగేసి లోపలకు వెళ్లాడు. మార్చురీ లోకి వెళ్లి ఓ శవాన్ని భుజాన వేసుకుని బోడిగాడితోటలోని రోటరీక్లబ్ శ్మశానవాటిక వైపు నడవసాగాడు. టీటీడీ కళ్యాణ మండపం సమీపానికి రాగానే బాడీలోని భేతాళుడికి మెలకువ వచ్చి... విక్రమార్క! ఇంత ఎండలో కూడా చెమటలు కార్చుకుంటూ నువ్వు పడుతున్న కష్టం చూస్తుంటే జాలేస్తుంది. నీకు శ్రమ తెలియకుండా వుండేందుకు ఓ రియల్‌స్టోరీ చెబుతాను... ఇద్దరం బార్‌లో కూర్చుని బీరు కొడుతూ మాట్లాడుకుందాం పద అని తీసుకెళ్లాడు. బేరర్‌కు బీరు ఆర్డర్‌చేసి భేతాళుడు కథ చెప్పసాగాడు.

రాజా, ఆరడుగుల అందగాడు, అరవై మూడేళ్ల నవయువకుడు, కళ్లద్దాలు పెడితే మెగాస్టార్, సిగరెట్ వెలిగించడంలో సూపర్‌స్టార్, స్టైల్ ఆఫ్ సింహపురి అనం వివేకానందరెడ్డి గురించి వినే వుంటావు. వై.యస్.రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితుడు ఆయన. వై.యస్. మరణానంతరం జగన్‌ను సీఎంను చేయాలంటూ నినదించిన వారిలో మొదటివ్యక్తి. ఆరోజు జగన్‌కు వ్యతిరేకంగా రేణుకాచౌదరి, వి. హెచ్. హనుమంతురావు, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, కేశవరావు, వెంకటస్వామి, మధుయాష్కీ, సర్వే సత్యనారాయణ వంటి నాయకులు నానా రకాలుగా మాట్లాడుతుండే, వారందరినీ కలిపి తిట్టిన నాయకుడు వివేకా! జగన్‌ను సీఎంను చేయకపోతే మీరు పురుగులు పట్టి పోతారంటూ వారికి శాపనార్థాలు కూడా పెట్టాడు. జగన్‌ను సీఎంను చేయాలంటూ అంతగా పోరాడిన వివేకాలో ఎందుకు మార్పొచ్చిందో, ఎందుకు మనసు మారిందో, జగన్ మీద ఏం మనస్థాపం చెందాడోగాని ఆయన మాటతీరు మారింది. జగన్‌పై విమర్శలకు మల్లుకున్నాడు. సర్వే సత్యనారాయణ, మధుయాష్కీ, హర్షకుమార్, రేణుకాచౌదరి వంటి వాళ్లు కూడా జగన్‌ను విమర్శించడంలో వివేకాతో పోటీపడలేకపోయారు. ఇలా వారానికొకసారన్నా జగన్‌ను తిట్టనిదే ఆయనకు నిద్రపట్టేది కాదు. ఎప్పుడన్నా ఒక వారం ఆయన తిట్టడం మరచిపోతే మీడియా వాళ్లు ఆయనను నిద్రలేపి మరీ తిట్టించే వాళ్లు. ఆరోజంతా అన్ని ఛానెల్స్‌లో జగన్‌ను ఆయన విమర్శించిన సీన్‌లే వస్తుండేవి. ఇలా జగన్‌పై మూడు విమర్శలు, ఆరు ఆరోపణలతో కాలం సాగుతుండగా, వివేకాకు హఠాత్తుగా ఆరోగ్యం బాగాలేక ఆరునెలలు విశ్రాంతిలో వుండాల్సి వచ్చింది. ఈ ఆరునెలలు కూడా రాగాలు పలికే వీణ మూగబోయినట్లు, చెట్టుమీద కోకిల గొంతు వాచి ఆపినట్లు, రైలింజన్‌కు సైలన్సర్ పెట్టినట్లు... మొత్తానికి కమలహాసన్ తీసిన 'పుష్పకవిమానం' మూకీ సినిమాలా వుండింది పరిస్థితి. మీడియా వాళ్లకయితే ఆ లోటు చెప్పలేనిది. పలు ఛానెల్ వాళ్లయితే జగన్‌ను విమర్శించండని నాయకుల వెంట పడ్డా... వివేకా లెవల్లో మేం మాట్లాడలేమంటూ తప్పించుకున్నారు.

ఆరునెలల తర్వాత వివేకా కోలుకున్నాడు. హైదరాబాద్ నుండి నెల్లూరొచ్చాడు. ఆరోగ్యం బాగాలేక కోలుకొనివచ్చాక 'కృష్ణా రామా' అని అనుకుంటూ ప్రశాంతంగా వుంటాడని అందరూ భావించారు. కాని ఇక్కడ సీన్ రివర్సయ్యింది. జగన్‌ను ఇంతకుముందు కంటే ఘాటుగా, నాటుగా విమర్శిస్తున్నాడు. వై.యస్. కుటుంబ సభ్యులను తీవ్రంగా తిడుతున్నాడు. ఆయన ఆరునెలల గ్యాప్ తర్వాత ఇంతగా రెచ్చిపోవడానికి కారణమేమిటి? ఈ విషయం తెలిసి కూడా చెప్పకపోయావో... ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియలిస్టువై కరెంట్ లేక, అప్పులపాలై వడ్డీలు కట్టక పరిశ్రమను మూతేసుకుని రోడ్డున పడతావని హెచ్చరించాడు.

అప్పుడు భేతాళుడు... ఇందులో పెద్ద ఆశ్చర్యమేముంది భేతాళ... క్రికెటర్ యువరాజ్ సింగ్ అమెరికాలో క్యాన్సర్ చికిత్స చేయించుకుని కోలుకున్నాక ఇండియాకు వచ్చాడు. వచ్చీరాగానే మైదానంలోకి దిగి సిక్సర్‌లతో తన సత్తా చాటుకున్నాడు. తనలో చేవ తగ్గలేదని నిరూపించాడు. వివేకా కూడా అంతే... ఆర్నెల్లు బాగాలేక ఇంటి పట్టున వున్నాడు కదా... క్యారెక్టర్ సాఫ్ట్ అయ్యుంటుందని అందరూ అనుకున్నారు.

కాని తన క్యారెక్టర్ గతంలో కంటే రఫ్‌గా వుందని చెప్పడానికి ఆయన అంతగా జగన్ మీద దాడి చేస్తున్నాడని చెప్పాడు. ఈ సమాధానంతో సంతృప్తి చెందిన భేతాళుడు బాడీని విక్రమార్కుడి భుజం మీదే వదిలేసి పక్కనేవున్న సెల్‌టవర్ ఎక్కేసాడు.

★★★★★

# భోగభాగ్యాలిచ్చే... లాఫింగ్ బుద్ధ!

*"ప్రస్తుతం మార్కెట్‌లోకి అడుగు పెడితే..దాదాపు ప్రతి షాపులోను... ప్రయాణించేందుకు ఏ టాక్సీనో పిలిపించుకుని కారెక్కితేనో... చాలా ఇళ్ల షోకేసుల్లో..టీపాయ్ పైనా...ఆఫీసుల్లో ఇలా ఎక్కడపడితే అక్కడ ఓ లావుపాటి వ్యక్తి గుండ్రని తలతో పెద్ద బానపొట్టతో నిత్య సంతోషంతో నవ్వులు చిందిస్తూ... చూడగానే మనకికూడా నవ్వు తెప్పించేలా ఉండే ఆకారంతో ఓ బొమ్మ కనిపిస్తోంది... ఇదే లాఫింగ్ బుద్ధ"*

భారతావనిలో గత రెండు దశాబ్దాలుగా లాఫింగ్ బుద్ధ ఎంతో ప్రాచుర్యం పొందాడన్నది వాస్తవం..నేడు ఎక్కడ చూసినా కనిపిస్తున్న ఈ బొమ్మకి పూజాదులు చేయకపోయినా..సుఖశాంతుల్ని, సిరిసంపదల్ని కురిపిస్తుందని ఫెంగ్‌షూయ్ నిపుణులు చెప్తుండటంతో దాదాపు ప్రతి ఒక్కరికీ దీనిపై గురిబాగానే కుదిరింది. ఇంతకీ ఫెంగ్‌షూమ్ వస్తువులలో అత్యంత ప్రాధాన్యత దక్కించుకున్న వాటిలో లాఫింగ్ బుద్ధ ఒకటి. హిందూదేవుళ్లలో ధనరాశులనిచ్చేది ధనలక్ష్మిగా పేర్కొంటూ ఆ మహాలక్ష్మి చిత్రాన్ని మన ఇళ్ళలో పెట్టుకుని ఎలా పూజిస్తామో, బౌద్ధమతంలో తమకు విజయాలను, ఐశ్వర్యాలను అందించేదిగా భావించి ప్రత్యేకంగా లాఫింగ్‌బుద్ధని పూజిస్తారు. భారతావనిలో పుట్టిన బౌద్ధమతం మనదేశంకన్నా విదేశాలలోనే ఎక్కువ ప్రాచుర్యం సంపాదించుకుంది. చైనా, జపాన్, థాయిలాండ్ ఇలా అనేక దేశాలతో లాఫింగ్ బుద్ధుడిపై అనేక రకాల ఆసక్తికరమైన కథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. సాక్షాత్తు ఆ బుద్ధ భగవానుడే యావత్ మానవాళి పడుతున్న కష్టాలను కన్నీళ్ళను చూసి అనేక మందిని ఓదార్చాడని, ఇంతటి సహనం, ఓర్పు, దయ అన్నీ కేవలం బుద్ధుడికి మాత్రమే సొంతమని ఆ క్రమంలోనే ఆయన లాఫింగ్ బుద్ధగా అవతరించాడని ఓ కథ ప్రచారంలో వుంది.




అయితే లాఫింగ్ బుద్ధని ఇష్టానుసారం ఎక్కడపడితే అక్కడ పెట్టకూడదని ఫెంగ్‌షూమ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆఫీసుల్లోను వాణిజ్య ప్రాంతాల్లోనూ వీలైనంత వరకు రిసెప్షన్‌లలోను, బిజినెస్ కౌంటర్లలో పెడితే ఫలితాలుంటాయి. అలాగే విద్యార్థులు తాము చదువుకునే టేబుల్‌పై ఉంచితే విద్యాసముపార్జన బాగా జరుగుతుందని, ఇళ్ళలో అయితే టీవీరూం, కామన్‌హాల్‌లలో వీటిని పెట్టాలి. మినహా బాత్‌రూంలలో, డైనింగ్‌హాల్లో, డ్రస్సింగ్‌రూంలలో పెట్టకూడదని అలాగే ఈ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితిలోనూ కిందపెట్టకూడదని, అలా పెట్టినందువల్ల అనర్థాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆఫీసుల్లో, ఇళ్ళలో ఎక్కడైనాసరే, ద్వారబంధానికి దగ్గర్లో కాని ఎదురుగా గాని, సరైన స్థలాన్ని నిర్ణయించి, భూమికి కనీసం అడుగున్నర ఎత్తులోనైనా ఉంచితే నిత్యసంతోషం అక్కడ తాండవిస్తుందని చెప్తున్నారు. లాఫింగ్‌బుద్ధ వివిధ రూపాల్లో లభ్యమవుతున్నాయి. బౌల్‌ని ఆకాశం వైపు చూపిస్తూ అనంత సంపదను అందుకునేలా ఉండేదానిని... దయామయ హృదయంతో చిరునవ్వులు చిందిస్తూ.. ఉండే బొమ్మ ఉంచిన చోట సకల సంపదలు వస్తాయని...ఫెంగ్‌షూమ్ నిపుణులు చెప్తున్నారు. అలాగే కుండలోని బంగారు నాణాలతో భుజంపై సంచీ వేసుకుని నవ్వుతూ కనిపించే లాఫింగ్‌బుద్ధ ఓ బంగారు తిన్నెపై కూర్చొని..ఏదో ప్రయాణానికి సిద్ధమవుతున్న వాడిలా ఉంటాడని, ఈ ప్రయాణం ఆధ్యాత్మికమైందని...అతని భుజంపై ఉండే గోతంలో ఉండే సకల భాండాగారం మనిషిలోని అంతర్గత భావాలకు చేతిలోని విసనకర్ర అవగాహన కల్పించే ఆయుధ చిహ్నాలుగా పేర్కొంటారు. ఈ బొమ్మ ఇంట్లో పెట్టుకుంటే సౌభాగ్యా లకు, సంతోషాలకు కొదువే ఉండదని.. ఫెంగ్‌షూమ్ నిపుణులు చెప్తున్నారు. ఏది ఏమైనా మన భారతావనితో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశలలో ప్రజలు కోరిన కోర్కెలు తీర్చే ఇష్టదైవంగా లాఫింగ్‌బుద్ధని మార్చుకొంటున్నా రన్నది వాస్తవం. ఇంట్లో నుంచి బైటకు వెళ్లే సమయంలో అతని పొట్టపైరాసి మొక్కుకుని వెళ్తే అనుకున్న కార్యం ఆనందంగా పూర్తవుతుందన్న నమ్మకం బహుళ ప్రచారంలో వుంది. వీలైనంత పెద్దది కొనుక్కుని అలంకార వస్తువుగా కూడా దీనిని వాడవచ్చని కొందరి అభిప్రాయం. ఏదిఏమైనా బాధల్లో, కష్టాల్లో ఉన్నప్పుడు లాఫింగ్‌బుద్ధని చూస్తే చాలు అన్ని సమస్యలు, బాధలు, కష్టాలు క్షణంలో మాయమై మనస్సుకు ప్రశాంతతనిస్తుందనడంలో సందేహం లేదు.

PDF Compressor Free Version



## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

వ్యాపకం పెరిగి ఆలోచనలు ఎక్కువగా ఉంటాయి కాని ఆచరణ తక్కువ. మాట దుడుకు, ఆవేశాలను తగ్గించుకొనకపోతే కుటుంబసభ్యులతో సమస్యలు రావచ్చును. వృత్తి వ్యాపారాలలో కష్టమునకు తగిన ఫలితం, అభివృద్ధి ఉంటుంది. ఆత్మీయులకు మంచి జరుగుతుంది. ఖర్చులు ఎక్కువగా వుండినను, ఆర్థిక పరమగు వత్తిడిని తట్టుకుంటారు.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర1, 2పాదాలు

ఏ పనిని చేపట్టినా సమర్థవంతంగా నడిపించ గలరు. సభలు, సమావేశాలలో మీ నిర్ణయాలకు ఆమోదం ఆచరణ ఉంటుంది. వృత్తిపరంగా బాగానే ఉంటుంది. రాబడి సామాన్యం. వ్యాపారవర్గాలకు పెట్టు బడులకుగాను ఆహ్వానాలు రావడం, క్రొత్త వ్యాపార ప్రయత్నాలు చేసే ప్రయత్నాలుంటాయి. కోపాలు తగ్గించుకొని అందరితో సామరస్యంగా మెలగండి.


## మిథునం



మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఆర్థిక వ్యవహారాలు, ఉద్యోగ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు ఆలస్యం కావచ్చును. వృత్తి వ్యాపారవర్గాలకు ఆదాయం పెరుగుతుంది. దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆలోచనలు సాగిస్తారు. స్థిరాస్తులను కొనే ప్రయత్నాలు జరుగుతాయి. స్థిరాస్తులు, షేర్ల మీద లాభాలుంటాయి. ఉద్యోగులకు పనిభారం, అధికారులకు స్థానమార్పులుంటాయి.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ఆర్థిక స్థితి స్తబ్దుగా ఉండి, ఆదాయం తగ్గుతుంది. వ్యాపారంలో అవకాశాలు తగ్గుతాయి. సొంత వృత్తులు వారికి కొంత మేలు. కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు, బంధువులతో గిట్టకపోవడం ఉంటుంది. ఖర్చులు అద నంగా పైనబడతాయి. అవసరాలకు ఋణాలు చేయడం, మూలధనం నుండి తీసి ఖర్చు పెట్టడం జరుగవచ్చును. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత ఉన్నది.


## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

మీ పనితనం, కార్యసామర్థ్యం వల్ల పెద్దల యొక్క సహచరుల యొక్క ప్రశంసలు లభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది. మిమ్మల్ని వేధించిన వారే మీతో చెలిమి కోరుతారు. వృత్తివ్యాపా రాలలో మంచి అవకాశాలు, అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు అనుకూల సమయమిది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

కుటుంబ ఆర్థిక వ్యవహారాలలో చిన్న ఇబ్బందు లుంటాయి. అయినా అధిగమిస్తారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం బాగుండి ఆదాయం బాగుంటుంది. అనుకున్న పనులు టెన్షన్‌తో జరుగుతాయి. అదనపు ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి. ప్రభుత్వ అనుమతులు బిల్లులు మంజూరు కాగలవు. వ్యవహారాలలో మీ మాటకు విలువ, గుర్తింపు బాగుంటుంది.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 14.06.2013 నుండి

తేది. 20.06.2013 వరకు

ఈవారం మేషంలో కేతువు, వృషభంలో రవికుజులు, మిధునంలో గురుబుధశుక్రులు, తులలో శనిరాహువులు, సింహ కన్య తులా రాశులలో చంద్రుడుంటారు.

### పంచాంగము :


గురుమౌఢ్యమి జరుగుచున్నది.

ముహూర్తములు ఉండవు.

### జ్యేష్ఠమాస శుక్లపక్షతిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 14 | శుక్ర | షష్ఠి | రా॥గం.5.28వ॥ |
| తేది. 15 | శని | సప్తమి | పూర్తిగ |
| తేది. 16 | ఆది | అష్టమి | రా॥గం.5.35వ॥ |
| తేది. 17 | సోమ | నవమి | రా॥గం.5.04వ॥ |
| తేది. 18 | మంగళ | దశమి | రా॥గం. 3.51వ॥ |
| తేది. 19 | బుధ | ఏకాదశి | రా॥గం.2:20వ॥ |
| తేది. 20 | గురు | ద్వాదశి | రా॥గం. 12.24వ॥ |


## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వ్యాపారులు, సంస్థలు, ఉద్యోగులపై అధికారుల దాడులుండవచ్చు. కాబట్టి జాగ్రత్త అవసరం. ప్రభుత్వ అనుమతులందు ఆలస్యం ఉంటుంది. అనుకున్న పనులు జరగడంలో ఆలస్యమై టెన్షన్ పడుతుంటారు. కాంట్రా క్టర్లు, బిల్డర్లకు ఆర్థిక ఇబ్బందులుండవచ్చును. అదనపు ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి. యజమానులకు వర్కర్లతో సమస్యలు ఏర్పడగలవు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

స్థిరాస్తుల లావాదేవీలు వాయిదా వేసుకోవడం మంచిది. వ్యవహారాలలో దూకుడు తగ్గించి ప్రశాంతంగా మెల గండి. వృత్తిపరంగా బాగుంటుంది. వ్యాపారవర్గాలకు ఆదాయం తగ్గడం, అవకాశాలు చేజారిపోవడం జరుగు తుంది. వాహనాలు నడపడం, ఎలక్ట్రికల్, యంత్రాల పనులందు జాగ్రత్త అవసరం. కుటుంబఖర్చులు బాగా పెరుగుతాయి. కోర్టు వ్యవహారాలు వాయిదాపడవచ్చు.


## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

న్యాయవాద, వైద్య, పరిశ్రమల రంగాలవారికి, చిరు వ్యాపారులకు అవకాశాలు దొరికి ఆదాయం పెరుగుతుంది. అనుకున్న పనులను పట్టుదలగా సాధిస్తారు. మీ సలహాలు సూచనలు ఎదుటివాడికి ప్రయోజనం కలిగిస్తాయి. శుభకార్యాలు నిర్ణయం కావడం, అధికారిక ప్రయాణాలుండటం జరుగుతుంది. కోర్టు కేసులందు అనుకూలత ఉంటుంది.


## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆర్థిక లావాదేవీలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి వ్యవహరించండి. వృత్తి వ్యాపారాలలో ఆశించి చేసే అభివృద్ధి ప్రయత్నాలు ఫలించవు. ఆదాయం తగ్గుతుంది. బంధువర్గం వల్ల ఇంట్లో సభ్యుల వల్ల సమస్యలు రావచ్చును. శుభకార్య ప్రయత్నాలు సరిగా జరగవు. అదనపు ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి కాబట్టి సిద్ధపడండి.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఈ రాశివారికి ఆర్థికస్థితి బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో అవకాశాలు బాగుండటం, ఆదాయం పెరగడం, పెట్టుబడులకు భాగస్వామ్యాలకు అవకాశం దొరకడం ఉంటుంది. అభియోగాలు తొలగిపోయి ప్రమోషన్లు, స్థానమార్పులు ఉద్యోగులకు అధికారులకు లభించగలవు. శుభకార్యాలు నిర్ణయం కావడం, దూర ప్రయాణాలుంటాయి. కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆదాయవ్యయాలకు చక్కని ప్రణాళికలు రూపొం దిస్తారు. వృత్తి వ్యాపారములందు అభివృద్ధి అవకాశము లుండి ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం అప్పుడప్పుడు సరిగా వుండదు. అనుకున్న పనులు నిదానంగా జరుగు తాయి. స్థిరాస్తుల కొనుగోలు కొరకు గట్టి ప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయబంధువులను కలుసుకొనడం, ప్రముఖులతో పరిచయాలు పెరగడం ఉంటుంది.

○ మీడియాపై దాడి...


# నిందితులపై చర్యలు తీసుకోండి

చీట్లాట ఆడే స్థావరంపై నిఘా పెట్టి చీట్లాట ఆడుతున్న దృశ్యాలను చిత్రీకరిం చేందుకు వెళ్ళిన జీ24ఛానల్ ప్రతినిధులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలు ధ్వంసం చేశారని, వారిపై సరైన చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరుజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సోమవారం జిల్లా ఎస్పీని కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాళెంలో వైయస్సార్‌సీపీ నాయకుడు మేనకూరు సీతారామిరెడ్డి కొన్నేళ్ళుగా పేకాట స్థావరాన్ని నిర్వహిస్తున్నాడని ఆదివారం ముమ్మరంగా సాగుతుండడంతో సమాచారం అందుకున్న జీ24ఛానల్ జిల్లా రిపోర్టర్ తులసీప్రసాద్, బుచ్చికి చెందిన స్టింగర్లు సురేంద్ర, రాంబాబు ఆ దృశ్యాలను కెమెరాలో బంధించేందుకు ప్రయత్నించారన్నారు. దీనిని గమనించిన నిర్వాహకులు, జూదమాడేవారు దాడిచేసి కెమెరాలను ధ్వంసం చేశారన్నారు. ఇందుకు స్పందించిన ఎస్పీ రమణకుమార్ దాడికి పాల్పడ్డ వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రూరల్ డీఎస్పీకి ఆదేశించారు. ఎక్కడ కూడా పేకాట, క్రికెట్ బెట్టింగ్ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీని కలిసిన వారిలో దూడల విజయ్, నరసింహులు, గౌస్‌బాషా, మునీంద్ర, రాజేష్, జనార్థన్‌లు ఉన్నారు.

# శివారులో మహిళ దారుణహత్య

నెల్లూరు నగర శివారు ప్రాంతమైన పడారుపల్లి ఆటోనగర్ కాలనీలో ఒక మహిళ దారుణహత్యకు గురైంది. వివరాల్లోకి వెళితే కమ్మరపల్లి వెంకటేశ్వర్లు, సులోచన(26), భార్యాభర్తలు. వీరికి శ్రీనివాసులు(8), వెంకటమహేష్(6) ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటేశ్వర్లు కార్పెంటర్‌గా పనిచేసేవాడు. ఏడునెల్ల క్రిందట గుండెపోటుతో చనిపోయాడు. దీంతో సులోచన ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తోంది. కుటుంబ పోషణకోసం నెల్లూరు విఆర్‌సి సెంటర్ వద్ద ఉన్న దుస్తుల దుకాణంలో పనికిచేరింది. ఈక్రమంలో ఆదివారం రాత్రి పిల్లలతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. అర్థరాత్రి దాటాక గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నుదిటిపై కత్తితో దారుణంగా మూడు కత్తి పోట్లు పొడిచి హత్యచేశారు. వారు వెళుతూ ఇంటి బయట తలుపుకు తాళం వేసి వెళ్ళిపోయారు. సోమవారం ఉదయం నిద్రలేచిన పిల్లలు తమ పక్కనే రక్తపు మడుగులో ఉన్న తల్లి శవమై కనిపించడంతో భయంగా కేకలేశారు. తలుపులు రాకపోవడంతో గట్టిగా తలుపులు తట్టగా చుట్టు పక్కలవారు గమనించి తలుపులు పగులగొట్టారు. లోనికి వెళ్ళి చూడగా సులోచన దారుణహత్యకు గురై ఉండటాన్ని గుర్తించి అయిదో నగర పోలీసులకు సమాచారం అందించారు. నగర డీఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి, సిఐ రాజశేఖరరెడ్డి అక్కడికి చేరుకుని నేరస్తులను గుర్తించేందుకు ట్రాకర్ డాగ్‌ను తీసుకొచ్చి పరిశీలించారు. క్లూస్ టీం సిబ్బంది వేలిముద్రలు సేకరించారు. అనంతరం మృతదేహానికి ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మంచిగా మెలగండి... మనుషులుగా బ్రతకండి



## రౌడీమేళాలో జిల్లా ఎస్పీ రమణకుమార్

భార్యాబిడ్డలను దృష్టిలో పెట్టుకుని మంచి మనుషులుగా జీవిం చేందుకు రౌడీషీటర్లు ప్రయత్నించాలని నెల్లూరుజిల్లా ఎస్పీ బివి రమణకుమార్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని రౌడీషీటర్లతో ఆదివారం సాయంత్రం ఎస్పీ రౌడీ మేళా నిర్వహించారు. నెల్లూరు నగరంలోని ఆరు పోలీసుస్టేషన్ల నుంచి 101మంది రౌడీషీటర్లు హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో నేరాలకు పాల్పడుతుంటారని, చేసిన తప్పులను సరి దిద్దుకుని సమాజంలో మంచి పౌరుడిగా జీవించాలని, అలాకాక పదేపదే తప్పుల్ని చేస్తుంటే చూస్తూ ఊరుకో మన్నారు. మీవల్ల మీ కుటుంబసభ్యులు, పిల్లలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. పోలీసు రికార్డుల్లో రౌడీషీటర్లుగా ఉన్నవారు అయిదేళ్ళుగా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉంటే సిఐ, ఎస్సైలు గుడ్‌కాండక్ట్ సర్టిఫికేట్ ఇస్తూ సిఫార్సు చేస్తే వారిపై రౌడీషీట్లు ఎత్తేస్తామన్నారు. జిల్లాలో రౌడీషీటర్ల కదలికలపై గట్టి నిఘా ఉంచుతామని అన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా ఎవరైనా తాను రౌడీనన్నా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించినా రాజకీయ నాయకుల అనుచరులమని ఏ రౌడీ షీటర్ అయినా భయపెట్టినా ఫోన్ 94407 96300రుకు సమాచార ఇవ్వాలన్నారు. డయల్ 100కు ఫోన్‌చేసి సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఉన్న రౌడీషీటర్లపై గట్టి నిఘా పెట్టినట్లు తెలిపారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు యాక్టివ్‌పర్సన్స్ ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీలు స్టేషన్‌లో, ముఖ్యకూడళ్ళు బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే యాంటీ గూండాయాక్ట్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఏఎస్పీ బిఆర్‌ఎస్ మూర్తి, డిఎస్పీలు బాలవెంకటేశ్వరరావు, శివారెడ్డి, సిఐలు శ్రీనివాసరావు, కెవి రత్నం, రామారావు, మంగారావు, నగర ఎస్సైలు పాల్గొన్నారు.


N.B.K.R.
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(AUTONOMOUS)
Estd: 1979
Accrediated by NBA (AICTE) and NAAC(UGC) with 'A' Grade
Granted AUTONOMOUS Status by UGC w.e.f. 2013

I B.TECH. ADMISSIONS - 2013

మా కళాశాలలో కన్వీనర్ కౌన్సిలింగ్ ద్వారా లేదా మేనేజ్‌మెంట్ సీటు పొందిన విద్యార్థులకు తమవంతు సామాజిక సేవా భావంతో క్రింది విధంగా ఫీజు నిర్ధారించడమైనది.

| EAMCET ర్యాంకు | ఫీజు |
|---|---|
| 1 - 10000 | రూ. 35,000/- |
| 10001 - 20000 | రూ. 50,000/- |
| 20001 - 30000 | రూ. 70,000/- |

నెల్లూరు/ గూడూరు/ నాయుడుపేట పట్టణముల నుండి కాలేజి బస్సు సౌకర్యం కలదు.

వివరాలకు: Dr. C. Raveendra Reddy
Cell No: 94415 72755

Dr.I.Gopal Reddy, Former V.C., JNTU, Chairman
Nedurumalli Ram kumar, Correspondent
Dr. V. Vijaya Kumar Reddy, Director

Location : Vidyanagar, SPSR Nellore (Dt)
website : www.nbkrist.org

PDF Compressor Free Version



# కల్యాణ వైభవం...!



నెల్లూరులో ట్రాన్స్‌కో ఏ.ఏ.ఇగా అందరికీ సుపరిచితులైన అత్తిపల్లి పరంధామరెడ్డి - పరమేశ్వరిల కుమార్తె బృంద - శ్రీకాంత్‌రెడ్డి (ఉలవపాడు వాస్తవ్యులు పొందూరు వెంకారెడ్డి - హనుమాయమ్మల కుమారుడు)ల కల్యాణం మే నెల 31వ తేదీ నెల్లూరులోని అనిల్‌గార్డెన్స్‌లో వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.

# అభివృద్ధికి చిరునామా వై.యస్.

- కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ప్రసంగిస్తున్న కాకాణి, పక్కన కొమ్మి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖరరెడ్డి చేసిన అభివృద్ధిని మరెవ్వరూ చేయలేరని వైయస్సార్‌సిపి సీఈసీ సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెనుబర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన డా॥ వైయస్‌ఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ పేదలందరికీ రేషన్ కార్డులు, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ తదితర పథకాలు అమలుచేసిన ఘనత వైయస్‌ఆర్‌దే నన్నారు. ఆరోగ్యశ్రీ పథకం నుంచి 133 వ్యాధులను తొలగించిన ఘనత కిరణ్ కుమార్‌రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో కరెంటు సరఫరా లేకపోయినా బిల్లు మాత్రం షాక్ కొడుతుందన్నారు. అమ్మహస్తం పథకంలో తొమ్మిది రకాల వస్తువులతో పాటు పురుగులు కూడా వస్తున్నాయని ఎద్దేవా చేసారు. సోనియాగాంధీ రాష్ట్రంలోని 10మంది నాయకుల పేర్లను లాటరీ తీస్తే అందులో కిరణ్ కుమార్‌రెడ్డి పేరు రావడంతో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. వైయస్సార్‌సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త కొమ్మి లక్ష్మయ్యనాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్, టీడీపి కుమ్మక్కై జగన్‌ను జైలుపాలు చేశాయన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లోనూ వైయస్సార్‌సిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శంకరరాజు, సుబ్బరాయులు, శ్యాంప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి మండల కన్వీనర్లు దుంపా రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వైయస్సార్‌సిపి నాయకులు బత్తిన పట్టాభిరామిరెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి తాళ్ళూరు రమణయ్యనాయుడు, శ్రీనివాసరాజు, శ్రీనివాసులు నాయుడు, శ్రీహరిరెడ్డి, సింహాశంకరరెడ్డి, బొమ్మిరెడ్డి రమణారెడ్డి, బాలగోపాలరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, గోపాల్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖకు పేరు తీసుకురావాలి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్

అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీసుశాఖకు పేరు తీసుకురావాలని నెల్లూరు జిల్లా ఎస్పీ బివి రమణకుమార్ సిబ్బందికి సూచించారు. చెముడుగుంటలోని జిల్లా పోలీసు శిక్షణా కళాశాలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 61మంది ఏఆర్ కానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుల్స్ పదోన్నతి కోసం నెలరోజులుగా ప్రీప్రమోషనల్ ట్రైనింగ్ పొందుతున్నారు. సోమవారం శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసువిధి నిర్వహణ కత్తిమీద సాములాంటిదని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలో శాంతిభద్రతలు క్షీణించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిసి ప్రిన్సిపల్ ఏఆర్ ఏఎస్పీ బిఆర్‌ఎస్ మూర్తి, వైస్‌ప్రిన్సిపల్ మోహన్‌రావు, హైదరాబాద్ సిటి ఏసీపీ పి.వెంకటేశ్వర్లు, డీఎస్పీలు సిబిజిడి లక్ష్మణకుమార్, సిఎల్ చంద్రశేఖర్, ఆర్ ఎస్సై విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఆరోగ్యశ్రీ



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ టి.శ్రీలక్ష్మి

నెల్లూరు దర్గామిట్టలోగల వైయస్సార్‌సీపీ కార్యాలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో భాగంగా ఈనెల 9న గైనకాలజి విభాగం వైద్య శిబిరాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి రోగులను పరీక్షించి తగు సూచనలు సలహాలతో పాటు ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ దివంగత మహా నేత వైయస్‌రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీకార్డుతో పేదలంధరూ ఉచితంగా వైద్యం చేయించుకునే వారని, కాని నేటి ముఖ్యమంత్రి దానికి తూట్లు పొడిచి 133వ్యాధులను ఆరోగ్యశ్రీ నుంచి తొలగించడంతో పేదలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. అందువల్లే ఈ శిబిరాలను వైయస్సార్సీపీ నిర్వహిస్తోందని తెలిపారు. రానున్న పదినెలల కాలంలో రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాజన్న రాజ్యం వస్తుందని అప్పుడు ఆరోగ్యశ్రీ ఆరోగ్యంగా అమలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సుజిత, హసీనమ్మ, మీన, లక్ష్మీ అన్నపూర్ణమ్మ, సరళ, శైలజ, మీనమ్మ, అనుపమ, రమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్టాక్ పాయింట్ల ఆధునికీకరణ

- జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



సెట్‌కాన్ఫరెన్స్‌లో సమీక్షిస్తున్న జాయింట్‌కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

నెల్లూరు జిల్లాలోని మండల స్టాక్ పాయింట్ల(ఎంఎల్‌ఎస్)ను ఆధునికీకరణ చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి తహశీల్దార్లతో సెట్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ఎంఎల్‌ఎస్ పాయింట్లలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు వెహికల్ ట్రాకింగ్ సిస్టం త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్టాక్ పాయింట్లలో కంప్యూటర్ సిస్టంను ఏర్పాటుచేసి ప్రత్యేక సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ, వక్ఫ్‌భూములకు సంబంధించి గ్రామస్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. ఏడో విడత భూపంపిణీ భూముల సేకరణ, లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలని ఆదేశించారు. రేషన్ డీలర్లకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయనున్నామని, దీని కోసం ఈనెల 12న బ్యాంకర్లతో సమావేశం నిర్వహించనున్నామన్నారు. 18న రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఓ ఉమామహేశ్వరరావు, డిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్వర్ణభారత్ ప్రతిభా పురస్కారాలు

గ్రామీణప్రాంతాల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రతియేటా 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తుండడం తెలిసిందే! ఈ యేడాది జిల్లా వ్యాప్తంగా, మండలాల స్థాయిలో పదవతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో జరిగే కార్యక్రమంలో సత్కరించనున్నారు. బీజేపీ జాతీయ నాయకులు యం.వెంకయ్యనాయుడు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ కాలమిస్ట్ ఎస్.గురుమూర్తి, ఆంధ్రా యూనివర్శిటీ మానసిక విభాగం అధిపతి డాక్టర్ అశోక్ అట్లూరులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారు.

# ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారుగా కె.వి.చలమయ్య



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాళ్ళకూరి నాగేశ్వరరావు నెల్లూరుకు చెందిన రొటేరియన్ పి.హెచ్.ఎఫ్. కె.వి.చలమయ్యను ఈనెల 8న మహాసభ గౌరవ సలహాదారుగా నియమించారు. ఈ సందర్భంగా చలమయ్య స్పందిస్తూ మహాసభ అభివృద్ధికి, ఆర్యవైశ్యులు ఆర్థిక, సామాజిక, రాజకీయ పెంపుదలకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనను ఆశీర్వదించి సహకరించిన తమిళనాడు గవర్నర్ కె.రోశయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి టి.జి.వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సూక్ష్మ రూపంలో బంగారు పలక





బంగారుతో సూక్ష్మరూపాలను తయారుచేసే నెల్లూరు జెండావీధికి చెందిన స్వర్ణకారుడు షేక్ ముసవ్వీర్ ఈసారి నూటఇరవై మిల్లీగ్రాముల బంగారంతో సూక్ష్మాతి సూక్ష్మమైన బంగారు పలకను తయారుచేసారు. విద్యాసంవత్సర ప్రారంభాన్ని స్వాగతిస్తూ బంగారు పలకపై అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊలను మలిచారు. కనురెప్ప మీద నిలబెట్టగల సూక్ష్మంగా దీనిని ఆయన సృజించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర వసతులను వినియోగించుకొని ప్రతి చిన్నారి చదువుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

సూక్ష్మ కళారూపాలను సృష్టిస్తున్న స్వర్ణకారుడు షేక్ ముసవ్వీర్ సామాజిక స్పృహకు "లాయర్" అభినందనలు.

# మూ'వీ'క్షణం



## కాపురానికి ఆరునెలలు



'దర్టీపిక్చర్'తో దడదడలాడించిన విద్యాబాలన్ పెళ్ళి చేసుకుని ఆరునెలలు అయ్యింది. ఈ ఆరునెలల్లో తన వైవాహిక జీవితం ఆనందంగానే వుందని ఆమె అంటుంది. పెళ్ళికి ముందు సహనటుడు రష్మి కేవలం నెలరోజులు మాత్రమే మీరు ఆనందంగా వుంటారని అన్నాడట! దానికి కౌంటర్‌గానే విద్యాబాలన్ ఈ స్టేట్‌మెంట్ ఇచ్చింది.



## యాక్టర్ కాదు... డైరెక్టర్

నాగబాబు కూతురు నిహారిక యాక్టింగ్ కంటే డైరెక్షన్ మీదే శ్రద్ధ చూపిస్తుందట! ప్రస్తుతం డైరెక్షన్‌కు సంబంధించి కోచింగ్ తీసుకుంటున్న నిహారిక, త్వరలోనే ఓ మూవీకి డైరెక్షన్ చేయబోతుందని టాక్!

## 'సిసింద్రీ'ని ఎత్తుకెళ్లేదాన్ని!

అఖిల్ 'సిసింద్రీ'ని సమంత ఇటీవలే చూసింది. చిన్నారిగా అఖిల్ చేష్టలను చూసి సమంత ఎంతో ముగ్ధురాలైందట! ఆ సినిమా వచ్చిన టైమ్‌లో నేను హీరో యిన్‌గా వుండుంటే... అఖిల్‌ను ఎత్తుకుపోయుండేదాన్నని సరదాగా పేర్కొంది సమంత. అఖిల్‌కి ఇది కాంప్లిమెంట్స్ అనుకోవాలో... లేదా అక్కినేనిపై అభిమానమను కోవాలో...?



## రైటర్ నుండి డైరెక్టర్‌కి

ప్రముఖ రచయిత కోన వెంకట్ దర్శకుడుగా పరిచయం అవడానికి రంగం సిద్ధమైంది. ఈ ఏడాది మొదట్లో ఒక్క పెద్ద నటుడితో కలిసి పనిచేస్తానని చెప్పిన ఆయన దానికంటే ముందుగా ఒక లఘుచిత్రాన్ని తీసే పనిలో వున్నారు.



## ప్రిన్స్ మెచ్చిన 'ప్రేమకథా చిత్రమ్'



సుధీర్ హీరోగా ప్రభాకర్ రెడ్డి దర్శకత్వంలో వచ్చిన 'ప్రేమ కథా చిత్రమ్' ప్రిన్స్ మహేష్ బాబు ప్రశంసలందుకుంది. ఈ చిత్రాన్ని చూసిన మహేష్ మంచి చిత్రమని కాంప్లిమెంట్స్ ఇచ్చాడు.

---



# గూడూరు డివిజన్ వార్తలు

### హరిచంద్రారెడ్డి ట్రస్టు ద్వారా

## 6.5 లక్షలతో వైకుంఠరథం



వైకుంఠ రథంను ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ నివాస్

జనుమూరు హరిచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సబ్ కలెక్టర్ నివాస్ అన్నారు. గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 8వ తేదీ ఆయన ట్రస్టు ఆర్థికసాయంతో 6.5లక్షలతో ఏర్పాటుచేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు అధ్యక్షుడు హరిచంద్రారెడ్డి వ్యాపారరీత్యా ఎక్కడ స్థిరపడినప్పటికీ సొంత ఊరి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పురాతనంగా పాడుపడిపోయి ఉన్న కోనేరు అభివృద్ధికి ట్రస్టు ద్వారా 60లక్షలు వెచ్చించడం ఎంతో అభినందనీయమన్నారు. అదే విధంగా పట్టణంలోని లోకల్ లైబ్రరీకి సొంత భవనంలేక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతుందన్నారు. అనంతరం ట్రస్టు అధ్యక్షుడు హరిచంద్రారెడ్డి మాట్లాడుతూ పట్టణానికి దూరంగా శ్మశానం ఉండడంతో పట్టణ ప్రజలుపడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన ట్రస్టు ద్వారా వాహనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.మునిగిరిష్, రొటేరియన్లు దయాకరరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మునిభాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యాన్ని పూర్తిస్థాయిలో అరికట్టాలి

### విద్యుత్‌శాఖ ఎస్.ఇ నందకుమార్

విద్యుత్ చౌర్యాన్ని పూర్తిస్థాయిలో అరికట్టాలని విద్యుత్‌శాఖ ఎస్.ఇ.నందకుమార్ అన్నారు. గూడూరు డీ.ఇ.కార్యాలయంలో ఆయన డివిజన్‌లోని అన్ని మండలాల విద్యుత్ శాఖాధికారులతో సోమవారం సమావేశమయ్యారు. మండలాల వారీగా ఏఈలతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విడుదలవుతున్న విద్యుత్‌కు ఖర్చవుతున్న విద్యుత్‌కు భారీగా వ్యత్యాసం ఉందన్నారు. వెంటనే విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతుంటే కేసులు నమోదుచేయాలని సూచించారు. ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనంలేదని, ఒక్కో ఏ.ఇ ఖచ్చితంగా ఐదు కేసులు నమోదు చేయాలని అన్నారు. అలాగే పాత బకాయిలు కూడా ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరగా వసూలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీ.ఇ ఇస్మాయిల్, ఏడి శ్రీధర్, ఏఈలు అక్కిలిగుంట ప్రసాద్, విజయకుమార్, సురేష్, శ్రీకాంత్, స్వామినాయక్, వరప్రసాద్‌రెడ్డి, మునీంద్ర, అంజయ్య, రాములు మరియు నాయుడుపేట డివిజన్ డి.ఇ.అంజీకుమార్, ఎ.డి.బాబురెడ్డి, సూళ్ళూరుపేట ఎ.డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు పొంగళ్లు

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరులో వెలసిన ముత్యాలమ్మకు ఆదివారం భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారికి పొంగళ్లు నైవేద్యాన్ని సమర్పించారు. ముందుగా అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయంలోని రావి చెట్టుకు ఊయలలు కట్టి మొక్కులు చెల్లించారు. ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు.

### మోడీ నాయకత్వంలో

## గెలుపు సాధిస్తాం

రానున్న సాధారణ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ విజయం సాధిస్తుందని భాజపా రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గసభ్యులు పనబాక కోటేశ్వరరావు జోస్యం చెప్పారు. మంగళవారం ఆయన కోటలో విలేకర్లతో మాట్లాడుతూ కేంద్రంలో అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని, అంతులేని అవినీతికి పాల్పడిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన ఒంగోలులో 5వేల మంది కార్యకర్తలు, ప్రజలతో ప్రజాచైతన్య సదస్సు నిర్వహించి స్థానిక ఎన్నికలకు శంఖారావం పూరిస్తామని, సదస్సులో వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## అర్హులందరికీ పక్కా ఇళ్లు

గూడూరు పట్టణంలో ఉన్న అర్హులందరికి పక్కా ఇళ్లు నిర్మిస్తామని తిరుపతి ఎంపి చింతా మోహన్ అన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. పలువురు మహిళలు తమ సమస్యలను ఎంపికి తెలియజేశారు. నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా రుణాలు ఇవ్వడంలో సిబ్బంది అభ్యంతరాలు తెలుపుతున్నారన్నారు. పట్టణంలో మహిళా బ్యాంకు ఏర్పాటుచేసి తమకు రుణాలను అందజేయాలని కోరారు. ఏళ్ల తరబడి పొదుపు గ్రూపుల్లో ఉంటున్నా దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు మంజూరు చేయలేదని పలువురు ఎంపికి ఫిర్యాదు చేశారు. ఎంపి మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణంతో గూడూరు పట్టణం విశాఖపట్నంలా మారబోతుందన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ కమలకుమారి, ఎంపిడివో నిర్మలాదేవి, పీఆర్‌పీ కవిత, సీఓలు ఎంపీ అబీద్ అలీబేగ్, కామాక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఫలసరుకుల పంపిణీ



వృద్ధులకు సరకులను పంపిణీ చేస్తున్న రోటరీ అధ్యక్షురాలు డా॥మెహర్మణి

గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ భవన్‌లో సోమవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు రోటరీ హెల్పేజ్ పథకం ద్వారా ఫలసరుకులు పంపిణీచేశారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ మెహర్మణి మాట్లాడుతూ బిడ్డల నుండి నిరాదరణకు గురైన వృద్ధులను గుర్తించి ప్రతి నెలా ఫలసరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పీవీ.కృష్ణయ్య, రొటేరియన్లు దయాకరరెడ్డి, కె.మునిగిరిష్, మయూరిశ్యామ్, కె.సుందర రామిరెడ్డి, జి.డి.రెడ్డి, ప్రసాద్, అశోక్, చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం



సర్టిఫికేట్లను అందజేస్తున్న సబ్ కలెక్టర్ నివాస్

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని గూడూరు సబ్ కలెక్టర్ జె.నివాస్ అన్నారు. గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గూడూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కోచింగ్ క్యాంప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం సర్టిఫికేట్లను సబ్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తల్లో ఏకాగ్రత ఎక్కువగా ఉంటుందని, వారి తర్వాత స్థానం క్రీడాకారులదేనన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కొణిదల మునిగిరిష్ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోచ్ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, జానకి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version

# పోర్టుకు సపోర్ట్

ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామం వద్ద ఏర్పాటైన ఓడరేవు నెల్లూరుజిల్లా అభివృద్ధికి బాటలు వేసిందని అందరి భావన. కాని ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటైన కృష్ణపట్నం ఓడరేవు ఏర్పాటులో పలు చట్టబద్ధంకాని అంశాలు చోటు చేసుకున్నాయని ముఖ్యంగా మడ అడవుల ధ్వంసం, స్థానికులు ఉపాధి కోల్పోవడం, పర్యావరణం దెబ్బతినడం జరిగిందని స్థానిక గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేయడంతో సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికారక కమిటి (సీఈసీ) ఈనెల 11న పరిశీలించడానికి వచ్చింది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జయకృష్ణన్ అధ్యక్షతన విశ్రాంత న్యాయమూర్తులు మహేంద్ర, ఏడిఎన్ రాములు సభ్యులుగా ఈ కమిటీలో వున్నారు. తీరప్రాంతంలో కమిటీ మడ అడవుల ప్రాంతాలను పరిశీలించి ఫిర్యాదులపై విచారణ జరిపింది. తీరప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపారని, ఉప్పుటేరు భూముల్లో లోకోషెడ్ నిర్మించారని చేసిన ఫిర్యాదు మేరకు కమిటీ పోర్టు సిఈవోను వివరణ అడగగా కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నుంచి అనుమతి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కండలేరు క్రీక్‌ను ఆధునీకరించడంలో పలు అంశాలలో ఉల్లంఘన జరిగినట్లు ఫిర్యాదు రావడంతో కమిటీ విచారించింది. సీఈసీ బృందం పర్యటనంతా రహస్యంగా సాగేలా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎవ్వరినీ సీఈసీ బృందసభ్యులను కలిసి తమ వాణి వినిపించేందుకు అనుమతించలేదు. సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేసిన చలివేంద్రం గ్రామ నివాసి వెంకటేశ్వరరావును గ్రానైట్‌యార్డు వద్ద సీఈసీ బృందం విచారించింది. ఓడరేవు సీఈఓ అనిల్‌కుమార్‌ను విచారించి వివిధ అంశాలపై వివరాలు రాబట్టారు. తదుపరి చిల్లకూరు మండలంలోని తీరగ్రామాలను పరిశీలించారు. అయితే పారిశ్రామికాభివృద్ధి కోణంలో ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని కొందరి అభిప్రాయం. కమిటీ నివేదిక కూడా ఇందుకు అనుకూలంగా వుండే అవకాశాలు లేకపోలేదు.

జిల్లా కలెక్టరేట్‌లోని గోల్డెన్‌జూబ్లీ సమావేశ మందిరంలో సీఈసీ బృందాన్ని టీడీపి, సిపిఎం, సిపిఐ, బాజపా నాయకులు, జనవిజ్ఞాన వేదిక సభ్యులు కలిసి పోర్టు యాజమాన్యం నిబంధనలకు చట్టాలకు వ్యతిరేకంగా చేస్తున్న పనుల గురించి వినతిపత్రం సమర్పించారు. మొత్తమ్మీద కృష్ణపట్నంపోర్టు నిర్మాణం వల్ల జరుగుతున్న అనర్థాలు, నష్టాలపై స్థానిక గ్రామప్రజలు చేసిన ఫిర్యాదుకు సుప్రీంకోర్టు స్పందించి కమిటీని వేయడం పట్ల అంతా హర్షం వ్యక్తమవుతోంది. అయితే ఈ కమిటీ దీనిపై ఎటువంటి నివేదిక ఇస్తుందో తదుపరి వాటి ఫలితాలు ఎలావుంటాయోనన్న ఉత్కంఠ ఇక్కడ నెలకొంది.

## గూడూరు సబ్ కలెక్టర్
# నివాస్ బదిలీ



నెల్లూరు జిల్లా గూడూరు సబ్ కలెక్టర్ నివాస్ బదిలీ అయ్యారు. అదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడిఏ పీఓగా బదిలీచేస్తూ బుధవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఐఏయస్ అధికారి అయన నివాస్ గత ఏడాది ఆగష్టు 28వతేదీన గూడూరు సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మునిసిపల్ ప్రత్యేక అధికారిగా కూడా ఆయన సేవలు అందించారు.

# సంకీర్తనా కోకిలకు అభినందనసభ



అమెరికాలో జరిగిన తానా(తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్‌అమెరికా) 19వ ద్వైవార్షిక సమావేశాల్లో పాల్గొనివచ్చిన సందర్భంగా సుప్రసిద్ధ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు జె.బాలార్కకు అభినందనసభను నెల్లూరు నగరం టౌన్‌హాలులో ఈనెల 16వతేదీ ఆదివారం సాయంత్రం 6.05గంటలకు విక్రమ సింహపురి సంగీతసభ, సింహపురి సుస్వరాలు, కళాంజలి సంయుక్త సారథ్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బి.వి.నరసింహం, వాకాటి విజయ కుమార్‌రెడ్డి, వీరిశెట్టి హజరత్‌బాబులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయఅతిథులుగా నెల్లూరుజిల్లా అదనపు జాయింట్‌కలెక్టర్ సి. హెచ్. పెంచలరెడ్డి, నెల్లూరు ఆర్డీఓ కె.మాధవీ లత, 'లాయర్'వారపత్రిక సంగ్రాహకులు తుంగా శివప్రభాత్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలార్క శిష్యబృందంచే అన్నమాచార్య సంకీర్తన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాంజలి అనంత్ సహకారం అందిస్తున్నారు.









Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY